RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 78 | మంగళవారం, ఏప్రిల్ 23, 2024 | పేజీలు : 4

## అరవింద్ కేజ్రీవాల్ అభ్యర్థనను తిరస్కరించిన ఢిల్లీ కోర్టు

న్యూఢిల్లీ: తన భార్య ఉండగా, తన డాక్టరుతో కలిపి మెడికల్ కన్సల్టేషన్ కు రోజూ 15 నిమిషాలు అనుమతించాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పెట్టుకున్న వినతిని ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు సోమవారం తిరస్కరించింది. స్పెషల్ జడ్జీ కావేరి బవేజా అవసరమైతే వైద్య చికిత్స అందించండి అని ఆదేశించారు. కోర్టు ఉత్తర్వుల కారణంగానే జుడీషియల్ కస్టడీలో ఉన్నానని అన్నందుకు కోర్టు ఆయనపై రూ. 75 వేల అపరాధం విధించింది.




**శామీర్‌పేట:** సిఎం రేవంత్ రెడ్డి హెలిప్యాడ్ ప్రాంతంలో డ్రోన్ కలకలం చెలరేగింది. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థుల తరపున జోరుగా ప్రచారం చేస్తున్నారు. సోమవారం ఆదిలాబాద్, నిజామాబాద్, మల్కాజ్‌గిరి లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో బహిరంగ సభల్లో పాల్గొన్నారు. సాయంత్రం మల్కాజ్‌గిరి సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సమయంలో శామీర్‌పేటలో ఆయన హెలిప్యాడ్ ప్రాంతంలో డ్రోన్ కలకలం చెలరేగింది. ఓ వ్యక్తి డ్రోన్‌ను ఎగురవేశాడు. హెలిప్యాడ్ వద్ద డ్రోన్‌ను ఎగరవేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసు కున్నారు. అయితే పోలీసుల విచారణలో డ్రోన్ ఎగురవేసిన వ్యక్తి రామంతపూర్ కు చెందిన గణేశ్ రెడ్డిగా గుర్తించారు. బిజెపితో కెసిఆర్ కుమ్మక్కు అయ్యారని, రాష్ట్రంలో 5 ఎంపి స్థానాల్లో బిజెపిని గెలిపించేలా ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. గడిచిన పదేళ్లుగా బిఆర్ఎస్, బిజెపి ఎంపిలు తెలంగాణకు సాధించిందేమిటని ప్రశ్నించారు.

## కాంగ్రెస్‌కు.. కామ్రేడ్లకు కుదిరిన దోస్తీ ఇది: సిఎం రేవంత్ రెడ్డి

భువనగిరి: భువనగిరి పాదాల వద్ద గగనమంత ఎత్తున ఎగిశాయి అభిమాన కెరటాలు. త్యాగాల స్థూపాల సాక్షిగా సాగిన జైత్రయాత్ర ఇది. కాంగ్రెస్‌కు.. కామ్రేడ్లకు కుదిరిన దోస్తీ ఇది.. కంచుకోటపై ఎగురుతుంది గెలుపు జెండా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. తాజాగా భువనగిరి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న వీడియోను సిఎం రేవంత్ పోస్ట్ చేశారు. దీంతోపాటు దీనిని ట్వీట్ చేశారు. కాగా, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని ఇటీవల ప్రకటనలో తాము పోటీలో లేని చోట తప్పకుండా కాంగ్రెస్‌కు మద్దతు ఉంటుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే లోక్‌సభ ఎన్నికల్లో కమ్యూనిస్టులతో కలిసి పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇటీవల కామ్రేడ్లతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఇందుకు సిపిఐ, సిపిఎం పార్టీలు సానుకూలంగానే ఉన్నాయి.

## ఎంఎస్‌ఎంఇలను ప్రభుత్వం నాశనం చేసింది

న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ సోమవారం ప్రధాని నరేంద్ర మోడీని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టింది. దేశవ్యాప్తంగా ఉన్న ఎంఎస్‌ఎంఇలను ప్రభుత్వం'నాశనం చేసింది' అని కాంగ్రెస్ ఆరోపించింది. అలీగఢ్‌లో నూరు సంవత్సరాలుగా సాగుతున్న తాళాల పరిశ్రమ మోడీ ప్రభుత్వ హయాంలో ఎందుకు ఇబ్బంది పడుతోందని పార్టీ ప్రశ్నించింది. అలీగఢ్‌లో ప్రధాని ర్యాలీకి ముందే ఆయనకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ప్రశ్నలు సంధించారు. హత్రాస్ బాధితురాలికి న్యాయం చేయడంలో బిజెపి ఎందుకు విఫలమైంది అని రమేష్ ప్రశ్నించారు.


'జుమ్లా వివరాల'పై తన వ్యాఖ్యల గురించి వివరించిన రమేష్ అలీగఢ్‌లోని దశాబ్దాల చరిత్ర కలిగిన తాళాల పరిశ్రమ మోడీ ప్రభుత్వ హయాంలో ఇక్కట్లు ఎదుర్కొంటున్నదని ఆరోపించారు. 'ఈ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎంఎస్‌ఎంఇలను నాశనం చేసింది. అలీగఢ్ ఏమీ మినహాయింపు కాదు. ప్రధాని మోడీ 2014లో ప్రచారం చేసినప్పుడు చిన్న వ్యాపార సంస్థలపైనే తన ప్రసంగంలో దృష్టి కేంద్రీకరించారు. అయినా పది సంవత్సరాల తరువాత తాళాల తయారీదారులు సరసమైన ధరలకు ముడి సరకులను కొనుగోలు చేసేందుకు అలీగఢ్‌లో ఇప్పటికీ ప్రభుత్వ డిపో లేదు' అని రమేష్ తెలిపారు. 'ఖరీదైన, ఆధారపడదగని విద్యుత్ సరఫరా కూడా ఒక ప్రధాన సమస్య. దీనితో తయారీలో తరచు జాప్యం జరుగుతోంది. ఇది తాళాల తయారీ వ్యయాన్ని గణనీయంగా పెంచుతోంది' అని రమేష్ 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ జిఎస్‌టి వ్యవస్థకు తాళాల తయారీదారులు అలవాటు పడలేకపోతున్నారని, చైనా సంస్థలతో పోటీ పడడంలో ప్రభుత్వం నుంచి వారికి మద్దతు లభించడం లేదని ఆయన ఆరోపించారు. 'ఒకప్పుడు ఎంతగానో వర్ధిల్లిన ఈ పరిశ్రమను బిజెపి ఎందుకు అలక్ష్యం చేసింది? తన ప్రభుత్వం నాసిరకం



జిఎస్‌టి అమలు వల్ల దారుణంగా దెబ్బ తిన్న ఎంఎస్‌ఎంఇల పునరుత్థానానిని ప్రధాని మోడీ వ్యూహం ఏమిటి' అని రమేష్ అడిగారు. హత్రాస్‌లో 19 సంవత్సరాల దళిత బాలికపై 2020 సెప్టెంబర్ నాటి హత్యాచారం కేసులో నిందితులైన నలుగురిలో ముగ్గురిని హత్రాస్ జిల్లాలో ఒక ప్రత్యేక న్యాయస్థానం 2023 మార్చి 2న నిర్దోషులుగా విడుదల చేసిందని ఆయన తెలిపారు.

'ప్రధాన నిందితుని అత్యాచారం లేదా హత్యతో సంబంధంలేని అభియోగాల కింద దోషిగా నిర్ధారించారు. తక్కిన ముగ్గురూ స్వేచ్ఛగా బయటకు వెళ్లారు. నేరం తరువాత 11 రోజులకు జరిగిన ఫోరెన్సిక్ పరీక్షతో సహా లోపభూయిష్ట పోలీసుల దర్యాప్తే ఇందుకు ప్రధాన కారణం. బిజెపి డబుల్ అన్యాయ్ సర్కార్ కలిగించిన ఇబ్బందులను బాధితురాలి కుటుంబం ఎదుర్కొన్నది' అని రమేష్ ఆరోపించారు. బాధితురాలు ప్రభుత్వ ఆసుపత్రిలో గాయాలతో మరణించడానికి ముందు 15 రోజుల పాటు జీవన పోరాటం సాగించిందని రమేష్ ఆరోపించారు. ఆ కుటుంబానికి న్యాయం కోరుతూ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించేందుకు యోగి ప్రభుత్వం వెనుకాడినట్లు తెలుస్తోందని రమేష్ పేర్కొన్నారు.

## రాహుల్ వచ్చి చీలికకు యత్నిస్తారు: స్మృతి ఇరానీ



అమేథీ (యుపి) : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈ నెల 26 తరువాత అమేథీకి వచ్చి, కులతత్వం పేరిట ప్రజలను విభజిస్తారని, ఒకదాని తరువాత ఆలయాలను సందర్శిస్తారని కేంద్ర మంత్రి, స్థానిక ఎంపి స్మృతి ఇరానీ సోమవారం ఆరోపించారు. అమేథీలోని భేతువా, భాదర్ ప్రాంతాల్లో తన ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డు పక్క సభల్లో స్మృతి ఇరానీ ప్రసంగిస్తూ, '26న వయనాడ్‌లో వోటింగ్ పిమ్మట రాహుల్ గాంధీ అమేథీ తన కుటుంబం అని ప్రతి ఒక్కరికీ చెప్పేందుకు ఇక్కడికి వస్తారు. ఇక్కడ సమాజంలో కులతత్వం జ్వాలలు రగిల్చేందుకు ప్రయత్నిస్తారు' అని చెప్పారు.

'రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అయోధ్యలో శ్రీరాముని విగ్రహం ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవానికి ఆహ్వానాన్ని తిరస్కరించినా అమేథిలో ఆలయాలను ఆయన సందర్శిస్తుండడం చూడవచ్చు. కనుక జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండడం అవసరం' అని ఆమె అన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అమేథిలో అనూహ్య పరాజయం ఎదురైంది. 15 ఏళ్ల పాటు సీటును నిలబెట్టుకుంటూ వచ్చిన రాహుల్ నుంచి స్మృతి అమేథిని కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో అమేథీ సీటుకు తమ అభ్యర్థిని ఇంకా ప్రకటించలేదు. కానీ మళ్లీ పోటీ చేయవలసిందిగా రాహుల్‌కు స్థానిక పార్టీ కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో అమేథీ సమస్యలను ఎన్నడూ ప్రస్తావించలేదని, తరచు సభ నుంచి అదృశ్యం అవుతుంటారని కూడా స్మృతి ఇరానీ ఆరోపించారు. రాహుల్ గాంధీ 15 ఏళ్ల పాటు ఎంపిగా ఉన్నప్పటికీ అమేథిలో ప్రజలకు తాగు నీరు కూడా లభించలేదని ఆమె ఆరోపించారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాతే అమేథి వాసులకు తాగునీటి సరఫరా జరిగిందని స్మృతి తెలిపారు.

## రాజ్‌నాథ్ సియాచిన్ సందర్శన



న్యూఢిల్లీ : ప్రపంచంలో అత్యంత ఎత్తైన యుద్ధ క్షేత్రం సియాచిన్‌ను రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోమవారం సందర్శించారు. ఆ ప్రాంతంలో భారత సమగ్ర సైనిక సన్నద్ధతను మంత్రి సమీక్షించారు. భారతీయ సైన్యం వ్యూహాత్మకంగా కీలక ప్రాంతమైన సియాచిన్‌లో 40వ తన ఉనికి వార్షికోత్సవం జరుపుకున్న తరువాత వారానికి రాజ్‌నాథ్ సింగ్ ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండేతో కలసి వచ్చిన రాజ్‌నాథ్ సింగ్ ఆ ప్రాంతంలో భద్రత పరిస్థితిని సమీక్షించినట్లు అధికారులు వెల్లడించారు. సియాచిన్‌లో మోహరించిన జవాన్లతో రాజ్‌నాథ్ ముచ్చటించారు కూడా. తన 'ఆపరేషన్ మేఘ్‌దూత్' కింద భారతీయ సైన్యం 1984 ఏప్రిల్‌లో సియాచిన్‌పై పూర్తి ఆధిపత్యం సాధించింది.

### అసలు సమస్యల నుండి దృష్టి మరల్చడానికి

## మోడీ కొత్త వ్యూహాలు

న్యూఢిల్లీ: వాస్తవ సమస్యల నుండి దృష్టి మరల్చడానికి మోడీ కొత్త వ్యూహాలు పన్నుతున్నారని, విషపూరిత భాషతో ద్వేష ప్రసంగాలు చేస్తున్నారని, అయితే ఈ అబద్ధాల వ్యాపారానికి ముగింపు దగ్గరకొచ్చిందని కాంగ్రెస్ సోమవారం తీవ్రంగా మండిపడింది. ప్రజల సంపద అంతా చొరబాటు దారులకు కాంగ్రెస్ తిరిగి పంపిణీ చేస్తుందని ప్రధాని మోడీ రాజస్థాన్ ఎన్నికల ర్యాలీలో చేసిన వ్యాఖ్యలపై ఆదివారం రాత్రి కూడా కాంగ్రెస్ భగ్గుమంది. ధరలు పెరుగుదల, నిరుద్యోగం ప్రముఖంగా ప్రస్తావిస్తూ తాజాగా కాంగ్రెస్ విడుదల చేసిన ప్రకటనను షేర్ చేస్తూ కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ " నరేంద్రమోడీ అంతా బాగానే ఉందని చెబుతారు. కానీ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం దేశంలో అత్యంత స్థాయిలో ఉన్నాయి." అని రాహుల్ ఎక్స్ ఖాతాలో హిందీలో ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ కూడా ప్రధాని మోడీపై తన విమర్శల దాడిని పెంచారు. " ప్రధాని మోడీ అనేక సమస్యలపై విషపూరిత ప్రసంగాలు చేస్తున్నారు. ఒక చిన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పాలి. 1951 నుంచి ప్రతి పదేళ్ల కోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తుంటారు. దీనివల్ల షెడ్యూల్ కులాలు, తెగల జనాభా ఎంత ఉందో వాస్తవంగా తేలుతుంది. 2021లో జనాభా లెక్కలు జరగాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు జరగలేదు. ఈ విషయంలో ప్రధాని ఎందుకు మౌనంగా ఉంటున్నారు ? " అని రమేశ్ ప్రశ్నించారు.



ఇది అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని నాశనం చేయడానికే ఈ కుట్ర అని ఆయన ఆరోపించారు.

## ఎన్నికల లబ్ధి కోసం మతపరమైన చీలికకు మోడీ యత్నాలు

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ రాజస్థాన్‌లో ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఎన్నికల్లో లబ్ధి కోసం దేశంలో మతపరమైన చీలికను సృష్టించడానికి ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ సోమవారం నాడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ మోడీ చేసిన వ్యాఖ్యలు ప్రధానమంత్రి పదవికి తగనివని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో లేని విషయాలను ప్రధాని ఉటంకిస్తున్నారని ఆయన ఆరోపించారు.

తమ పార్టీ మేనిఫెస్టో గురించి తనకు జ్ఞానాన్ని ప్రసాదించడానికి అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రధానిని కోరారని ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజల సంపదను ముస్లింలకు పంచి పెడుతుందని రాజస్థాన్ సభలో మోడీ ఆరోపించారు. దేశ వనరులపై మొదటి హక్కు మైనారిటీలకే ఉంటుందంటూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అన్నట్లు కూడా మోడీ చెప్పారు. ప్రజల సంపదను చొరబాటుదారులకు, అధిక సంతానం ఉన్న వారికి పంపిణీ చేయాలని కాంగ్రెస్ ఆలోచిస్తుందంటూ కూడా రాజస్థాన్‌లోని బన్సారాలో ప్రసంగిస్తూ మోడీ ఆరోపించారు.



గరుడ వార్త

మంగళవారం, ఏప్రిల్ 23, 2024

## సంపాదకీయం

# 'ఇండియా'కు ఆరంభ అనుకూలతలు

పద్దెనిమిదవ సార్వత్రిక ఎన్నికల ఆరంభ దశలో ప్రతిపక్ష ఇండియా కూటమికి అనేక అనుకూలతలు ఉన్నాయి. వాటి నుంచి అది ప్రయోజనం పొందనున్నది. దేశంలోని దాదాపు ఐదో వంతు నియోజకవర్గాలలో పోలింగ్ మొదటి దశలోనే జరగనుండడమే అందుకు కారణంగా చెప్పవచ్చు. తొలుతనే ఆధిక్యతను సమకూర్చుకు నేందుకు వివిధ అనుకూలతలు 'ఇండియా'కు ఒక అవకాశాన్ని కల్పించనున్నాయి. మూడు అంశాలు సంయుక్తంగా 'ఇండియా'కు ఈ అవకాశాన్ని కల్పిస్తున్నాయి. తొలిదశ పోలింగ్ జరగనున్న నియోజకవర్గాలలో ఎన్‌డీఏ, 'ఇండియా'లు 2019 సార్వత్రిక ఎన్నికలలో ఇంచుమించు సమానస్థాయిలో సీట్లు సాధించుకున్నాయి. ప్రస్తుత రాజకీయ పొత్తుల ప్రాతిపదికన చూస్తే తొలిదశ పోలింగ్ జరగనున్న నియోజకవర్గాలలో గత పర్యాయం ఎన్‌డీఏ, 'ఇండియా' చెరి 49 సీట్లను గెలుచుకున్నాయి. మిగతా ఆరు దశలలోను ఎన్‌డీఏకే స్పష్టమైన అనుకూలత ఉన్నది. అయితే తొలి దశ పోలింగ్ జరగనున్న నియోజకవర్గాలలో ఉభయ కూటములకు విజయావకాశాలు సమస్థాయిలో ఉండడం గమనార్హమైన విశేషం. 2019 అనంతర పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తే ఈ సమతుల్యత 'ఇండియా'కు అనుకూలంగా మొగ్గుతుంది. ఇండియా కూటమి 55 స్థానాల్లో ఆధిక్యతలో ఉన్నదని, ఎన్‌డీఏ 42 స్థానాలలో మాత్రమే ముందంజలో ఉన్నదని విశదమవుతుంది. తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్‌లలో 'ఇండియా' భాగస్వామ్య పక్షాలు కొంత మేరకు విజయావకాశాలను కోల్పోయినప్పటికీ అవి. ఇది కేవలం గణాంక సంభావ్యత మాత్రమే కాదు, శుక్రవారం నాడు పోలింగ్ జరగనున్న కొన్ని ప్రాంతాలలో ఇండియా కూటమికి రాజకీయ అవకాశాలు మెరుగుపడనున్నాయి. జాట్, గుజ్జర్, మీనా తదితర వ్యవసాయక కులాల జనాభా చెప్పుకోదగ్గ సంఖ్యలో ఉన్న రాజస్థాన్ ఉత్తర, తూర్పు ప్రాంతాలు ఆ రాష్ట్రంలో రైతు ఉద్యమానికి గుండెకాయ వంటివి. ప్రస్తుత ఎన్నికలలో సీపీఎం, రాష్ట్రీయ లోక్ తాంత్రిక్ పార్టీతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకున్నది. ఈ పొత్తు వల్ల భారతీయ జనతా పార్టీకి నష్టం వాటిల్లే అవకాశం ఎంతైనా ఉన్నది. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే ఈ తొలిదశ పోలింగ్ శాతం రెండో దశ పోలింగ్‌పై ప్రభావం చూపనున్నది. ఉత్తరప్రదేశ్‌లో తొలిదశలో వాయవ్య ప్రాంతంలోని ఎనిమిది నియోజకవర్గాలలో పోలింగ్ జరగనున్నది. ఆ ప్రాంతంలో ముస్లిం ఓటర్లు అత్యధికంగా ఉన్నారు. ఈ కారణంగా సమాజ్‌వాది పార్టీ ఈ నియోజకవర్గాలలో మెరుగైన ఫలితాలను సాధించే అవకాశమున్నది. రైతుల ఉద్యమం కూడ ఈ ప్రాంత ప్రజలను బాగా ప్రభావితం చేసింది. మహారాష్ట్రలో విదర్భ ప్రాంతం వలే మధ్యప్రదేశ్‌లో మహాకోశల్ ప్రాంతం ఇప్పటికీ కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్నది. ఉత్తరాది, పశ్చిమ రాష్ట్రాలలో బీజేపీ జైత్రయాత్రను అడ్డుకునేందుకు విదర్భ, మహాకోశల్ ప్రాంతాలు 'ఇండియా' కూటమికి ముఖ్యంగా కాంగ్రెస్‌కు ఒక మంచి అవకాశాన్ని సమకూర్చనున్నాయి. ఎగువ అసోంలోని అన్ని నియోజకవర్గాలకు, ఉత్తర బెంగాల్‌లోని మూడు స్థానాలకు నేడు పోలింగ్ జరగనున్నది. ఈ నియోజకవర్గాలు అన్నిటినీ 2019లో బీజేపీ గెలుచుకున్నది. బీజేపీ వాటిని ఈసారి మళ్లీ గెలుచుకోలేకపోవచ్చు. అయితే అసోం, బెంగాల్ రాష్ట్రాలలో బీజేపీతో దీటుగా తలపడేందుకు ప్రతిపక్ష కూటమి ఈ స్థానాలను గెలుచుకోవలసి ఉన్నది. ఈశాన్య భారతంలోని పర్వత ప్రాంతాల రాష్ట్రాలు అన్నిటిలోను ఒకటి రెండు చోట్ల మినహా అన్ని నియోజకవర్గాలలోను నేడు పోలింగ్ జరగనున్నది. ఈ రాష్ట్రాల్లో బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రాబల్యాన్ని మణిపూర్ మహా విషాదం ప్రతికూలంగా ప్రభావితం చేసే అవకాశం లేదన్నది పరిశీలకుల అభిప్రాయంగా ఉన్నది. బీజేపీ తన సిట్టింగ్ ఎంపీలలో సగం మందికి పైగా మళ్లీ టిక్కెట్లు ఇవ్వకపోవడం 'ఇండియా' కూటమికి మరొక విజయావకాశాన్ని సమకూర్చనున్నది. రాజస్థాన్‌లో తన 11 మంది ఎంపీలలో తొమ్మిది మందికి మళ్లీ టిక్కెట్లు ఇచ్చేందుకు బీజేపీ నిరాకరించింది. అధికార పార్టీ అభ్యర్థిత్వాన్ని పొందలేకపోయిన ఆ తొమ్మిదిమందీ నాయకత్వంపై తిరుగుబాటు చేశారు. 'ఇండియా' కూటమి తన 48 మంది ఎంపీలలో 28 మందిని మళ్లీ పోటీకి నిలబెట్టింది. తమిళనాడులో తన 38 మంది సిట్టింగ్ ఎంపీలలో 18 మందిని మార్చి వేసింది. క్లుప్తంగా చెప్పాలంటే ఉత్తరాదిన ఇండియా కూటమికి 2019 అనంతర అసెంబ్లీ ఎన్నికలలో లభించిన ఆధిక్యతలు ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలలో దానికి విజయావకాశాలుగా మారనున్నాయి. దక్షిణాదిన 2019లో ఈ కూటమి తాను గెలుచుకున్న సీట్లను విజయవంతంగా రక్షించుకుంటున్నది. అంతేకాకుండా తొలి దశలోనే ఆ సంఖ్యా బలానికి అదనంగా 10 నుంచి 15 సీట్లను చేర్చుకునే అవకాశమున్నది. అయితే రాజకీయ అవకాశాలు అంత తేలిగ్గా సమకూరుతాయా? అందునా మోదీ – అమిత్ షా నేతృత్వంలోని బీజేపీ ప్రత్యర్థిగా ఉన్న పరిస్థితులలో అది మరీ కష్టం.

# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఈటెల రాజేందర్ కోడలు





**శామీర్ పేట, (గరుడ వార్త) :** మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం ఆయన కోడలు క్షమిత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదివారం రాత్రి మండల కేంద్రం శామీర్ పేట లో బిజెపి నాయకులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారాన్ని చేశారు. బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ బిజెపి కమలం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. దేశం మరింత అభివృద్ధి చెందాలంటే బిజెపికి ఓటు వేయాలని చెప్పారు. ఇంటింటికి తిరుగుతూ కమలం గుర్తు పై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈటెల క్షమితకు ఆర్ వెంకటనారాయణ దంపతులు శాలువాతో సత్కరించి, పసుపు బొట్టు, చీరను, శివాజీ విగ్రహ ప్రతిమ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హేమారెడ్డి, ఆర్ వెంకట్ నారాయణ, పవన్ గౌడ్, మైసయ్య, ఏ శ్రీనివాస్, శివ, సాయి గౌడ్, శ్రీకాంత్, రమేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, చందర్ గౌడ్, మాధవరెడ్డి, వెంకటేష్, ప్రసాద్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## నిషేధిత బిజీ 3 పత్తి విత్తనాలు పట్టివేత సంయుక్తంగా పట్టుకున్న ఎస్ఓటి, శామీర్ పేట పోలీసుల





**శామీర్ పేట, (గరుడ వార్త):** నిషేధిత బిజి–3 పత్తి విత్తనాలను ఎస్ఓటి పోలీసులు, శామీర్ పేట పోలీసులతో కలిసి పట్టుకున్నారు. అక్రమంగా రవాణా చేస్తున్న నిషేధిత పత్తి విత్తనాలను సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్స్ టీం, మేడ్చల్ ఎస్వోటీ పోలీసులు, శామీర్ పేట పోలీసులతో కలిసి సోమవారం పట్టుకున్నారు. గడ్డం శ్రీకాంత్, గోషిక నవీన్ కుమార్ నిషేధిత బీజీ–3 పత్తి విత్తనాలను రవాణా చేస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు ఎస్వోటీ పోలీసులు, శామీర్ పేట పోలీసులు ఉమ్మడిగా ఆపరేషన్ నిర్వహించారు. రాజీవ్ రహదారి మీదుగా రవాణా చేస్తున్న విత్తనాలను ఆరెంజ్ బోవెల్ రిసార్ట్ వద్ద పట్టుకున్నారు. శ్రీకాంత్, నవీన కుమార్ను ఆదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ.30 లక్షల విలువ చేసే 1.2 టన్నుల బీజీ 3 విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. ఉల్లిపాయల సంచుల్లో వారు బీజీ 3 విత్తనాలను రవాణా చేస్తున్నారు. విచారణలో కర్ణాటక రాష్ట్రం కొప్పల్ జిల్లా కుష్టగి పట్టణం నుంచి మంచిర్యాల జిల్లా మందమర్రికి విత్తనాలను తరలిస్తున్నట్టు వెల్లడైంది. గడ్డ శ్రీకాంత్, గోషిక నవీన్ కుమార్ డ్రైవర్లు కాగా శివయ్య ఆలియాస్ సిద్ధయ్య, సురేష్ యాదవ్లు వారిని విత్తనాలను రవాణా చేసేందుకు పురమాయించారు.

## సోమవారం 11 నామినేషన్లు దాఖలు చేశారు

### - మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ మల్కాజ్గిరి:** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో సోమవారం రోజున 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పట్నం సునీత రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని ,రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ అభ్యర్థిగా అప్పారావు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థులుగా అంతోనీ డేవిడ్, పాలది పవన్ కుమార్, పెండ్యాల శేష సాయి వర ప్రసాద్,కంటే సాయన్న , బేగారి లోకేష్ ,భారత సుదర్శన్ నామినేషన్లు వేయగా, బిజెపి తరపున ఈటల రాజేందర్ నామినేషన్ దాఖలు చేశారు,మహమ్మద్ అక్బర్ నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో దీక్షలు ఏంటీరా...బాబు



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** తెలంగాణ కాంగ్రెస్‌లో సీనియర్ నేతల దీక్షలు.. కొందరు నిమ్మరసం ఇవ్వడాలు చర్చనీయాంశం అవుతున్నాయి. నాలుగు రోజుల క్రితం మోత్కుపల్లి దీక్ష చేయగా.. సీనియర్ నేత వీ.హనుమంతరావు దీక్షకు సంఘీభావం తెలుపగా సర్వే సత్యనారాయణ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఇప్పుడు.. వీహెచ్ మౌన దీక్ష చేయగా.. దానం నాగేందర్ నిమ్మరసం ఇచ్చి విరమింపజేయడం ఆసక్తి రేపుతోంది.పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణ పాలిటిక్స్ ఇంట్రస్టింగ్ మారుతున్నాయి. ఒకవైపు.. ప్రధాన పార్టీలన్నీ ప్రచారంలో దూసుకెళ్తుంటే.. టీ. కాంగ్రెస్‌లో మాత్రం దీక్షల సీజన్ నడుస్తోంది. కొందరు సీనియర్లు దీక్ష చేస్తుంటే.. మరికొందరు ఆ దీక్షలకు మద్దతు తెలిపి.. నిమ్మరసం ఇచ్చి విరమింపజేస్తున్నారు. తాజాగా.. హైదరాబాద్ అంబర్ పేటలోని తన నివాసంలో కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మౌన దీక్షకు దిగారు. తన వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసేలా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బీజేపీకి అనుకూలంగా మాట్లాడినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అవాస్తవాలు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వీహెచ్ డిమాండ్ చేశారు. ఇక.. బీజేపీలోకి వెళ్తున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఆయన.. జీవితాంతం కాంగ్రెస్‌లోనే ఉంటానని స్పష్టం చేశారు. బీజేపీలోకి వెళ్తున్నాననే ప్రచారానికి చెక్ పెట్టేందుకే ఒక్కరోజు మౌన దీక్ష చేశానన్నారు వీహెచ్.ఇదిలావుంటే.. మూడు రోజుల క్రితం మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత మోత్కుపల్లి నరసింహులు కూడా ఒక్క రోజు దీక్ష చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగ సామాజికవర్గాలకు కాంగ్రెస్ రెండు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మోత్కుపల్లి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నిరసన దీక్ష చేపట్టారు. తన ఇంట్లో దీక్ష చేపట్టిన మోత్కుపల్లికి కాంగ్రెస్ సీనియర్ నేత వీ.హనుమంతరావు సంఘీభావం తెలిపారు. సర్వే సత్యనారాయణ మోత్కుపల్లికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఇక.. 80 లక్షల మంది ఉన్న మాదిగ సామాజిక వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత ఎన్నికల్లో ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు మోత్కుపల్లి నరసింహులు. అటు.. మోత్కుపల్లి నిరసన దీక్షకు వివిధ జిల్లాల దళిత సంఘాల నేతలు హాజరై సంఘీభావం ప్రకటించారు. మొత్తంగా.. తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేతల వరుస దీక్షలు హాట్‌టాపిక్‌గా మారాయి. అటు.. మోత్కుపల్లి, ఇటు వీహెచ్.. ఇద్దరు దీక్షలు చేపట్టడం.. వారికి టీ.కాంగ్రెస్ నేతలే నిమ్మరసం ఇచ్చి విరమింపజేయడాలు ఆసక్తి రేపుతున్నాయి

## 25 నుంచి తెలంగాణకు బీజేపీ జాతీయ నేతలు

**హైదరాబాద్:** తెలంగాణలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలపై బీజేపీ అగ్రనాయకత్వం దృష్టి సారించింది. ఇప్పటికే తెలంగాణలోని కీలక నేతలు ఆయా నియోజకవర్గాల్లో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల చివరి వారంలో కేంద్ర అగ్ర నాయకులు కూడా తెలంగాణలో ప్రచారానికి రానున్నారు. ముఖ్య నాయకుల ప్రచారంతో జోరు పెంచేందుకు బీజేపీ సిద్ధమవుతోంది. ఈ నెల 25న నామినేషన్ల దాఖలు గడవు ముగియనున్ననేపథ్యంలో పలువురు జాతీయ నేతలు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ప్రచారానికి వస్తున్నారు. ఈ నెల 25న బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఈ పర్యటనలో భాగంగా వరంగల్‌తోపాటు మరో మూడు చోట్ల ఆయన ప్రచారం చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.అదే సమయంలో పార్టీ ముఖ్య నేతలతో ఆయన సమావేశం కానున్నారు.

## ఆపరేషన్ ఆకర్ష్... ఫెయిలైందా ముగ్గురితో ముగింపేనా

**హైదరాబాద్:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ హైప్ ఇచ్చిన ఎమ్మెల్యేల చేరికల అంశం క్రమంగా బెదిరింపుల జాబితాలోకి చేరుతోంది. పార్లమెంట్ ఎన్నికలకంటే ముందే ఎమ్మెల్యేలను పెద్ద ఎత్తున చేర్చుకుంటామని బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకుంటామని ప్రకటనలు చేశారు. కానీ ఇప్పుడు ప్రత్యేకమైన కారణాలతో చేరిన ముగ్గురు ఎమ్మెల్యేలు తప్ప మిగిలిన వారు వెనకడుగు వేస్తున్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కూడా చివరి క్షణంలో ఆగిపోయారు. తన మనవరాలితో తన తాత కాంగ్రెస్ పార్టీలో చేరడం లేదన్న ప్రకటన చేయించారు. ప్రభుత్వాన్ని కూల్చేస్తామన్న హెచ్చరికలు క్రమంగా పెరుగుతూండటంతో రేవంత్ రెడ్డి ముందు జాగ్రత్త పడుతున్నారు. మొదట్లో ఆయన ఎమ్మెల్యేలను చేర్చుకోవాలని అనుకోలేదు. కానీ ప్రభుత్వ మనుగడపై పదే పదే బీఆర్ఎస్, బీజేపీ నేతలు వ్యాఖ్యలు చేస్తూండటంతో ఆయన ఎమ్మెల్యేలను ఆకర్షించాలని నిర్ణయించుకున్నారు. చాలామంది ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని సంకేతం ఇవ్వడానికి ముందస్తుగా మర్యాదపూర్వక భేటీలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీతో పాతిక మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారన్న అభిప్రాయాన్ని కల్పించేందుకు ప్రయత్నించారు. బీఆర్ఎస్ నుంచి వెళ్లిపోయే నేతలు పెరిగిపోతూండటంతో.. బీఆర్ఎస్ఎల్పీ విలీనం ఖాయమనుకున్నారు. కానీ రాను రాను పరిస్థితి నెమ్మదించింది. లోక్ సభ టిక్కెట్లు ఆఫర్ చేసిన వారు మాత్రమే పార్టీలో చేరారు. మిగిలిన వారు ఇంకా నిర్ణయం తీసుకోలేదు. బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకుంటామని ఇరవై ఐదు మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతారని చేస్తున్న ప్రచారం అంతా డొల్లగా తేలుతోంది. ముందుకు వచ్చిన ఒక్కో ఎమ్మెల్యేకు కండువా కప్పుతున్నారు కానీ..అందర్నీ ఒకే సారి చేర్చుకుని షాకివ్వాలని అనుకోవడం లేదు. ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ఎల్పీ విలీనం పూర్తి చేసి.. కేసీఆర్ నైతిక స్థైర్యం దెబ్బతీయాలని అనుకున్నారన్న ప్రచారం జరిగింది. కానీ అక్కడొక ఎమ్మెల్యే.. ఇక్కడొక ఎమ్మెల్యే తప్ప.. అందరూ కలసి కట్టుగా వచ్చి చేరే అవకాశాలు కనిపించడం లేదు. ఇప్పటికే ముగ్గురు మాత్రమే కాంగ్రెస్ లో చేరారు. దానం నాగేందర్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం కోసం చేరారు. ఒక వేళ ఓడిపోతే ఆయనకు మంత్రి పదవి ఇస్తారమని ఆఫర్ ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. కడియం శ్రీహరి కూడా పార్టీలో చేరారు.

## నందమూరి కుటుంబంతోనే నేను



**హైదరాబాద్, ఏప్రిల్ 22:** ఏపీలో ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ దివంగత నందమూరి తారకరత్న సతీమణి అలేఖ్య రెడ్డి చేసిన ట్వీట్ ఒకటి చర్చనీయాంశం అవుతోంది. ఆమె తాను ఎవరికి సపోర్ట్ చేస్తున్నాననే విషయాన్నే ఆ ట్వీట్ చేశారు. నిజానికి అలేఖ్య రెడ్డి వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ వైపు నిలుస్తారనే విషయం అందరిలోనూ ఆసక్తిగా ఉంది. ఇందుకు కారణాలు కూడా ఉన్నాయి. అలేఖ్య రెడ్డి భర్త తారకత్నది నందమూరి వంశం పైగా టీడీపీ కుటుంబం. అలాగే అలేఖ్య రెడ్డికి వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డికి చాలా దగ్గరి బంధుత్వం ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల ఉగాది వేడుకులను అలేఖ్య రెడ్డి ఇంట్లోనే విజయసాయి రెడ్డి జరుపుకున్నారు. తారకరత్న చనిపోయిన సందర్భంలో కూడా విజయసాయి రెడ్డి నందమూరి కుటుంబ సభ్యులతో చేతులు కలిపి ఆ క్రతువులు అన్నింటిని పూర్తి చేశారు. రాజకీయ, వ్యక్తిగత వైరుధ్యాలు ఎక్కడా చూపకుండా విజయసాయి రెడ్డి నందమూరి కుటుంబంతో ఆ సమయంలో కలిసిపోయారు. తర్వాత రాజకీయాల పరంగా వేర్వేరుగానే ఉంటున్నారు. పరస్పర విమర్శలు కూడా ఉంటున్నాయి. అయినా, వ్యక్తిగత జీవితంలో అలేఖ్య రెడ్డి విజయసాయి రెడ్డిని తన తండ్రి లాగే చూస్తుంటారు. మా జీవితంలో నాన్నలాంటి గొప్పవ్యక్తి విజయసాయిరెడ్డి అంకుల్ అని.. ఆయన ఆశీర్వాదాలు మాకు ఎప్పుడూ ఉంటాయని అలేఖ్య రెడ్డి ఓ సందర్భంలో అన్నారు. తమ కష్టసుఖాల్లో వెంటనే ఉండి ధైర్యం చెప్పారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉండి కూడా ఉగాది తమతో జరుపుకోవడం చాలా సంతోషకరం అని అన్నారు. తాజాగా అలేఖ్య రెడ్డి చేసిన ఓ ట్వీట్ ప్రాధాన్యం సంతరించుకుంది. రాబోయే ఎన్నికల్లో తాను తన బాలయ్య మామయ్య వైపే నిలుస్తానంటూ ట్వీట్ చేశారు. తన ఇన్‌స్టా, ఫేస్ బుక్, ట్విటర్ లలో బాలక్రిష్ణ, మోక్షజ్ఞతో తాను తన పిల్లలు ఉన్న ఫొటోను అలేఖ్య రెడ్డి షేర్ చేశారు. నేను ఏ వైపు ఉన్నానని తనను కొంత మంది అడుగుతున్నారని.. తన సమాధానం ఇదే అని అన్నారు. తాను, తన పిల్లల పట్ల అంగీకారం, ప్రేమ ఉన్న వైపే తాము ఉంటామంటూ పోస్ట్ చేశారు. దీంతో ఆమె నందమూరి వంశానికే, అంటే టీడీపీకే మద్దతిస్తున్నట్టు ప్రకటించారు.


## ఖజానా గలగల

**- 20 లక్షల కోట్లు...**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్నుల వసూళు పెరిగాయి. 2024 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో, మన దేశంలో నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ. 19.58 లక్షల కోట్లకు చేరాయి. వార్షిక ప్రాతిపదికన 17.70 శాతం ఇవి పెరిగాయి. 2022-23 ఫైనాన్షియల్ ఇయర్‌లో ఈ మొత్తం రూ. 16.64 లక్షల కోట్లుగా ఉంది. కేంద్ర బడ్జెట్ సమయంలో, 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 18.23 లక్షల కోట్ల ప్రత్యక్ష పన్ను వసూళ్లను అంచనా వేశారు. తర్వాత దానిని రూ. 19.45 లక్షల కోట్లకు సవరించారు. అయితే, ఆదివారం విడుదల చేసిన గణాంకాలు ఈ అంచనాను కూడా కూడా దాటాయి. రివైజ్డ్ ఎస్టిమేషన్స్ కంటే దాదాపు రూ. 13 వేల కోట్లు ఎక్కువగా భారత ప్రభుత్వ ఖజానాలోకి చేరాయి. బడ్జెట్ అంచనాలతో పోలిస్తే ఏకంగా 1.35 లక్షల కోట్లు ఎక్కువగా వసూలయ్యాయి. ఇది 7.40 శాతం వృద్ధి. ఈజ24లో స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లురూ. 23.37 లక్షల కోట్లుగా ఉన్నాయని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు వెల్లడించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య 18.48 శాతం తగ్గి రూ. 19.72 లక్షల కోట్లకు పరిమితమైంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో స్థూల కార్పొరేట్ పన్ను వసూళ్లు 13.06 శాతం పెరిగి రూ. 11.32 లక్షల కోట్లకు చేరాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తం రూ. 10 లక్షల కోట్లు. అఃఆు గణాంకాల ప్రకారం, నికర కార్పొరేట్ పన్ను వసూళ్లు కూడా ఈజ23 కంటే ఈజ24లో 10.26 శాతం పెరిగి రూ. 9.11 లక్షల కోట్లకు చేరుకున్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య రూ. 8.26 లక్షల కోట్లుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో స్థూల వ్యక్తిగత ఆదాయ పన్ను వసూళ్లు 24.26 శాతం పెరిగి రూ. 12.01 లక్షల కోట్లకు చేరాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య రూ. 9.67 లక్షల కోట్లు. నికర వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లు కూడా 2023-24 ఆర్థిక సంవత్సరంలో 25.23 శాతం పెరిగి రూ. 10.44 లక్షల కోట్లను అధిగమించాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తం రూ. 8.33 లక్షల కోట్లుగా ఉంది. అఃఆు లెక్కల ప్రకారం, 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 3.79 లక్షల కోట్ల విలువైన రిఫండ్స్ జారీ అయ్యాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలోని రూ. 3.09 లక్షల కోట్ల రిఫండ్స్‌తో పోలిస్తే గత ఫైనాన్షియల్ ఇయర్‌లో ఇవి 22.74 శాతం పెరిగాయి.

# మోదీ గ్యారంటీ : 'ఒకే దేశం, ఒకే నాయకుడు'




మొత్తం ఓటర్లు 96 కోట్ల మందికి పైమాటేబీ 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలలో 543 నియోజకవర్గాలు, వీటిలో 10 లక్షలకు పైగా పోలింగ్ బూత్‌లు... ప్రపంచ అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ రూపురేఖలివి. అయినా ఈ బృహత్ ప్రజాస్వామ్య సమాజంలో సార్వత్రిక ఎన్నికల పోరాటం కేవలం ఒకే ఒక్క పేరుపై జరుగుతోంది: నరేంద్ర దామోదర్ దాస్ మోదీ. 2024 సార్వత్రిక ఎన్నికలు అంతిమ అధ్యక్ష-తరహా ఎన్నికల పోరు. అధికార భారతీయ జనతా పార్టీ ఈ ఎన్నికల సమరాన్ని పార్లమెంటరీ ప్రజాస్వామ్యం రూపంలో చేస్తోంది! తనవైన సొంత ఎన్నికల వ్యూహాలు ఉన్న కేరళ, ప్రాంతీయ నాయకుల మధ్య పాత తరహా పోరు జరుగుతున్న ఆంధ్రపదేశ్‌ను మినహాయిస్తే ప్రతి ఇతర రాష్ట్రంలోను ఒకే ఒక్క అభ్యర్థి ఉన్నాడు. ఈ సార్వత్రిక ఎన్నికలను అతడు తన నాయకత్వంపై ఒక రెఫరెండమ్ (ప్రజాభిప్రాయ సేకరణ)గా మార్చి వేశాడు. ఆ ఒకే ఒక్క అభ్యర్థి నరేంద్ర మోదీ అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. బీజేపీ మానిఫెస్టో సైతం ఒక వ్యక్తికి ఎనలేని ప్రాధాన్యమిచ్చింది. ఆ ఎన్నికల ప్రణాళిక ఇచ్చిన ప్రతి హామీలోనూ 'మోదీకీ గ్యారంటీ' అనే ఊతపదం (భాషా భూషణం) కనిపిస్తుంది. అంతేనా? మానిఫెస్టో ప్రతి పేజీని నరేంద్ర మోదీ బొమ్మలు ఆవరించుకుని ఉన్నాయి. 'ఒకే దేశం, ఒకే నాయకుడు' పేరిట జరుగుతున్న అవధులు లేని వ్యక్తి పూజలో పార్టీ వ్యక్తిత్వం అంతర్గతమైపోయింది. 1970 దశకంలో కాంగెస్ అధ్యక్షుడు దేవ్‌కాంత్ బారువా 'ఇండియాయే ఇందిర, ఇందిరే ఇండియా' అని ఇందిరాగాంధీని అపఖ్యాతికరంగా ప్రస్తుతించిన అనంతరం ఒక సార్వత్రిక ఎన్నికల సమరం పూర్తిగా ఒక వ్యక్తి కేంద్రంగా జరగడం ఇదే మొదటిసారి. నరేంద్ర మోదీని మొట్టమొదట ప్రధానమంత్రి పదవికి తీసుకువచ్చిన 2014 సార్వత్రిక ఎన్నికల సమరం 'అచ్చే దిన్' (మంచి రోజు) హామీతో మార్పుకు ఓటుగా (ఓట్ ఫర్ ఛేంజ్) జరిగిందిబీ 2019 సార్వత్రిక పోరు కూడా నాయకత్వం గురించే అయినా పుల్వామా ఉగ్రదాడి, బాలాకోట్ ప్రతీకార దాడుల ఫలితంగా జాతీయవాద భావోద్వేగ పూరిత వాతావరణంలో జరిగింది. మరి ఇప్పుడైనా అంటే 2024 సార్వత్రిక ఎన్నికలు అయినా ఉద్యోగాలు, ద్రవ్యోల్బణం, ఆదాయ అసమానతలు మొదలైన ప్రజా సమస్యలు కేంద్రంగా జరుగుతున్నాయా అంటే లేదనే చెప్పి తీరాలి. ఆ అంశాల ప్రాతిపదికన జరుగుతున్నాయని కనీసం ఎవరూ చెప్పడమే లేదు. గత పదేళ్ల మోదీ సర్కార్ సాఫల్య వైఫల్యాలపై అర్థవంతమైన చర్చ సైతం జరగడం లేదు. బీజేపీ ఓటర్లను మినహాయిస్తే హిందుత్వకు సైతం ఎలాంటి ప్రాధాన్యం లభించడం లేదు. తీవ్ర స్థాయిలో ఊదరగొడుతున్న 'వికసిత్%-%భారత్' కథనాన్ని సైతం, ఒకే ఒక్క నాయకుడు మాత్రమే భారత్‌ను ఉజ్వల భవిష్యత్‌లోకి తీసుకువెళ్లగలడన్న మౌలిక విశ్వాసం చుట్టూ నిర్మించారు. 2036లో ఒలింపిక్ క్రీడోత్సవాలను భారత్‌లోనే నిర్వహించనున్నామనే హామీని సైతం నరేంద్ర మోదీయే శాశ్వతంగా ప్రధానమంత్రిగా ఉంటారనే భరోసా ఆధారంగా ఇవ్వడం జరిగింది. 2022 నాటికి 'నవభారత్' నిర్మాణ స్వప్న సాకార గడువును చాలా నేర్పుగా 2047కు, దాని అనంతర కాలానికి మార్చి వేశారు. ప్రధానమంత్రి 'అమృత్ కాల్' దార్శనికతలో దాన్ని ఒక భాగంగా చేర్చారు. నిజానికి 'గ్యారంటీ' అన్న భావన బీజేపీ సొంతం కానేకాదు. ఆ పదాన్ని తొలుత సృష్టించింది ఆమ్ ఆద్మీ పార్టీ. 2020లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వం ప్రాతిపదికగా చేస్తూ ఆ పదాన్ని ఆప్ వాడింది. ఆ తరువాత హిమాచల్, కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో తమ హామీల గురించి నొక్కి చెప్పేందుకు కాంగ్రెస్ ఆ పదాన్ని బాగా ఉపయోగించుకున్నది. ఇప్పుడు అదే ప్రధానమంత్రి నరేంద్ర యోదీ యుఎస్‌పి (యూనిక్ సెల్లింగ్ ప్రపోజిషన్)గా ఉన్నది. ఓటర్లు సాధారణంగా స్థానిక నాయకుల మాటలను నమ్మరని, నరేంద్ర మోదీ లాంటి జాతీయ స్థాయి నాయకులనే విశ్వసిస్తారనే అవగాహనే 'గ్యారంటీ'కి ప్రధాన ఆధారం (వాస్తవ లబ్ధి దక్కకపోయినా ఎక్కువగా ఆశాభావమే 'గ్యారంటీ'కి ప్రాతిపదికగా ఉన్నప్పటికీ మోదీ లాంటి నేతలను ప్రజలు తప్పక విశ్వసిస్తారు మరి). కర్ణాటకే ఇందుకొక మంచి ఉదాహరణ. కోటీశ్వరులు, పార్టీ ఫిరాయింపుదారులు, రాజకీయ కుటుంబాల వారసులతో రాష్ట్ర బీజేపీ నిండిపోయి ఉంది. 'భిన్నమైన పార్టీ'గా పేరుపొందిన బీజేపీ ఇప్పుడు కర్ణాటకలో నరేంద్ర మోదీ కేంద్రిత ఎన్నికల ప్రచార యంత్రాంగం ఆధారంగా ఎట్టి పరిస్థితులలోనూ, ఏ విధంగానైనా సరే గెలిచి తీరేందుకు శతథా ప్రయత్నిస్తోంది. సిట్టింగ్ ఎంపీలలో సగం మందికి పైగా (వీరందరూ సీనియర్, విధేయ కార్యకర్తలు) మళ్లీ పార్టీ టిక్కెట్ ఇవ్వడానికి నిరాకరించిన బీజేపీ, దేవెగౌడ నాయకత్వంలోని జనతాదళ్ (ఎస్)తో పొత్తు పెట్టుకున్నది. ఏడాది క్రితం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో దేవెగౌడ పార్టీకి వ్యతిరేకంగా బీజేపీ పోరాడింది. జనతాదళ్ (ఎస్) తండ్రి%-%తనయుడి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మాత్రమేనని తూర్పార పట్టింది. అధికారంలో ఉన్నప్పుడు పాలనా వ్యవస్థను పూర్తిగా అవినీతిమయం చేసిందని కూడా తీవ్రంగా ఆరోపించింది. దక్షిణ బెంగళూరులో యువ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య ఒక ఆదివారం ఉదయం 'రన్ ఫర్ నమో' ఈవెంట్‌ను నిర్వహించారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్నవారికి ప్రధానమంత్రి ముఖచిత్రం ఉన్న టీషర్ట్‌లు, మాస్క్‌లు పంపిణీ చేశారు జై శ్రీరామ్, భారత్ మాతాకీ జై అనే నినాదాల మధ్య 'మోదీ మోదీ' అనే మంత్రఘోష ఆ ప్రాంతమంతా ప్రతిధ్వనించింది. కర్ణాటకలో బీజేపీ తప్పక గెలిచే లోక్‌సభ నియోజకవర్గాలలో దక్షిణ బెంగళూరు ఒకటి. అయినప్పటికీ దక్షిణ బెంగళూరులోనే కాకుండా రాష్ట్రంలోను, దేశవ్యాప్తంగాను ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలోను బ్రాండ్ మోదీ పేరిటే ఈ సార్వత్రిక ఎన్నికలలో పోరాడుతున్నామని యువ ఎంపీ తేజస్వి సూర్య అంగీకరించారు. ఒక విధంగా బీజేపీ శ్రేణుల మోదీ స్థిరీభావనం (మోదీ ఫిక్సేషన్) అర్థం చేసుకోదగిందే. ప్రధానమంత్రికి లభిస్తున్న తిరుగులేని ప్రజాదరణ మీ విజయానికి తప్పక తోడ్పడే అవకాశమున్నప్పుడు అందుకు మీరు ఎందుకు గర్వపడకూడదు? ఆశిస్తున్న విజయోన్నతికి ఆ అవకాశాన్ని ఎందుకు ఉపయోగించుకోకూడదు? ఇప్పుడు బీజేపీ సరిగ్గా చేస్తుంది అదేనని చెప్పవచ్చు. ఇందిరాగాంధీ హయాంలో కాంగ్రెస్ పార్టీ 1971 అనంతరం ఆమెకు లభించిన 'విజయేందిర', 'దుర్గామాత' కీర్తిప్రతిష్ఠల ఆధారంగా తన వ్యూహాలను రూపొందించుకోలేదా? ప్రజల విశ్వాసాన్ని పరిపూర్ణంగా పొందిన తమ అపూర్వ అగ్రనేత కీర్తి ప్రతిష్ఠలను బీజేపీ ఎందుకు ఉయోగించకోకూడదు? అయితే ఎన్నికలలో ఓటర్లను ఆకట్టుకునేందుకు అటువంటి వ్యూహాలను అనుసరించడం అర్థం చేసుకోదగిన విషయమే కానీ బహుళ%-%పార్టీ ప్రజాస్వామ్యంలో అది సదా ఆరోగ్యకరమైన పరిణామం కాదు, కాబోదు. మరింత స్పష్టంగా చెప్పాలంటే అటువంటి వ్యూహాలను అనుసరించడం సమస్త ఇతర నాయకులు, రాజకీయ పక్షాలు అన్నిటినీ ఓటర్లు ఎన్నుకునేందుకు అసంగతమైన వారు, అనవసరమైనవిగా చేసేందుకు ప్రయత్నించడమే అవుతుంది. మోదీ నాయకత్వ పోకడలను ఇప్పుడు మౌనంగా అంగీకరిస్తున్న సంఘ్ పరివార్ ఒకప్పుడు 'వ్యక్తి' (నాయకుడు) ప్రాముఖ్యత కంటే 'సంఘటన్' (సంస్థ) ప్రాధాన్యాన్ని తరచు నొక్కి చెపుతుండేది. 1999, 2004 సార్వత్రిక ఎన్నికల సందర్భంలో 'భారత్ ఎదురుచూస్తున్న నాయకుడు'గా వాజపేయిని అభివర్ణిస్తూ బీజేపీ చేసిన ప్రచారోద్ధృతి పట్ల సంఘ్ పరివార్ ఎలా ఆగ్రహం వ్యక్తం చేసిందో గుర్తు చేసుకోండి. వాజపేయికి అలా ఎనలేని ప్రాధాన్యమివ్వడం సంఘ్ పెద్దలు ససేమిరా అంగీకరించలేదు. మరి అదే సంఘ్ పరివార్ ఇప్పుడు 'ఆయేగా తో మోదీ హి' ప్రచారార్భాటాలను నిరాక్షేపంగా సమ్మతిస్తోంది. మూడోసారి అధికారంలోకి వచ్చిన పక్షంలో నరేంద్ర మోదీ తప్పకుండా తమ సైద్ధాంతిక ఎజెండాలోని ప్రధాన అంశాలన్నిటినీ తప్పకుండా అమలుపరుస్తారనే భరోసా పూర్తిగా ఉండడం వల్లే సంఘ్ పెద్దలు మౌనం వహించారు. సంకీర్ణ ప్రభుత్వాల కాలంలో ప్రధానమంత్రిగా ఉన్న వాజపేయి కనీస ఉమ్మడి కార్యక్రమం ప్రతిబంధకాల నడుమ ప్రధానమంత్రిగా, కూటమి అధినేతగా తన విధులను అతి జాగ్రత్తగా నిర్వర్తించవలసి వచ్చింది. మోదీకి అటువంటి ఇబ్బందులు లేవు. సొంత మెజారిటీతో అధికారంలోకి వచ్చిన మోదీ సర్కార్ అధికరణ 370ని రద్దు చేసిందిబీ అయోధ్యలో రామాలయాన్ని నిర్మించిందిబీ ఉమ్మడి పౌరస్మృతిని అమలుపరుస్తామని ఇప్పుడు హామీ ఇస్తోంది.

## కొనుగోళ్లపై సస్పెన్స్....!

**జనగామ :** జనగామ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం, ఇతర పంట ఉత్పత్తు ల కొనుగోలుపై సస్పెన్స్ నెలకొంది. ఈనెల 10న జరిగిన ఘటన నేపథ్యంలో ట్రేడర్లు కొనుగోళ్లకు దూరంగా ఉన్నారు. తమపై పెట్టిన కేసులను ఎత్తివేసి హమాలీల సమస్యను పరిష్కరించే వరకు కొనుగోళ్లు జరపబోమని భీష్మించుకు కూర్చున్నారు. ఇదే డిమాండ్‌పై ఈనెల 11న మార్కెట్ కార్యదర్శికి సైతం ముందుస్తు నోటీసును జారీ చేశారు. ధాన్యంతో పాటు మక్కలు, చింతపండు లాంటి ఇతర ఉత్పత్తుల కొనుగోళ్లను సైతం ట్రేడర్లు నిలిపివేశారు. దీంతో అధికారులు తల పట్టుకోవాల్సి వస్తోంది. జనగామ మార్కెట్‌కు ఇప్పటికే మక్కలు, చింతపండు రావడం ప్రారంభమైంది. ఈనె ల 11 నుంచి ఆదివారం వరకు జనగామ మార్కెట్‌కు నాలుగు రోజుల పాటు వరుసగా సెలవులు వచ్చాయి. సెలవుల తర్వాత సోమవారం మార్కెట్‌లో కొనుగోళ్లు జరగాల్సి ఉంది. కానీ.. ట్రేడర్లు ముందుకు రాకపోవడంతో కొనుగోళ్లు నిలిచిపోయే అవకాశం కనిపిస్తోంది. జనగామ మార్కెట్‌లో కొనుగోళ్లకు దూరంగా ఉంటామని ట్రేడర్లు ఇచ్చిన నోటీసులపై మార్కెటింగ్ శాఖ అధికారులు శనివారం ట్రేడర్లతో చర్చలు జరిపారు. ఈనెల 10న మార్కెట్‌లో జరిగిన రైతుల ఆందోళన నేపథ్యంలో ముగ్గురు ట్రేడర్లపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై రాష్ట్రస్థాయిలో పెద్ద చర్చ జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి సైతం స్పందించి శుక్రవారం రాష్ట్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రేడర్లు, మిల్లర్లు మద్దతు ధరకే ధాన్యాన్ని కొనాలని, లేదంటే బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో పాటు ట్రేడర్లు ఇచ్చిన ముందస్తు నోటీసులపై మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు ప్రారంభించారు. జనగామ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ట్రేడర్లతో మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజునాయక్ శనివారం చర్చలు నిర్వహించారు. కనీస మద్దతు ధరకు(ఎంఎస్‌పీ) ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ట్రేడర్లకు సూచించారు.

## 'లోక్‌సభ' పోరులో గెలుపే లక్ష్యంగా పార్టీల వ్యూహాలు

## శ్రేణులు, నాయకుల సమన్వయంపై కాంగ్రెస్ ఫోకస్...




నామినేషన్ల పర్వం మొదలైంది. పార్టీలు సమరానికి సై అంటున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచార పర్వంలోకి దిగడంతో పాటు ఓ వైపు కేడర్‌ను కలుస్తూ.. మరోవైపు ప్రజల్లోకి వెళ్తూ గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఈ క్రమంలోనే ఆయా పార్టీల అధినాయకత్వాలు కూడా తమ అభ్యర్థుల గెలుపు కోసం వ్యూహాలకు పదను పెడుతున్నాయి. లోక్‌సభ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జిలను నియమించడంతో పాటు ప్రత్యర్థి పార్టీల నుంచి శ్రేణుల చేరికల పై దృష్టి సారిస్తున్నాయి. రాష్ట్ర, జాతీయ నాయకులతో రోడ్‌షోలు బహిరంగ సభలకు పార్టీలు ప్లాన్ చేస్తుండటంతో ఉమ్మడి వరంగల్ రాజకీయాలు వేడెక్కు తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టిన కాం గ్రెస్.. బీఆర్‌ఎసకు కంచుకోటగా ఉన్న వరంగల్, మహబూబాబాద్ లోక్‌సభ స్థానాల్లో పాగా వేసేందుకు వ్యూహ రచన చేస్తోంది. 2014 నుంచి తమ చేతికి చిక్కని ఓరుగల్లులో పాగా వేయాలని ప్రణాళిక రచిస్తోంది. వరంగల్ లోక్‌సభ స్థానాన్ని గులాబీ పార్టీ నుంచి చేజిక్కించుకునేందుకు వలసలపై దృష్టి పెట్టిం ది. సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావులతో పాటు 20మందికి పైగా కార్పొరేటర్లు, ముగ్గురు మున్సిపల్ చైర్మన్లను బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెసలోకి చేర్చుకున్నారు. అంతేగాకుండా స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కాంగ్రెసలో చేర్చుకుని ఆయన కుమార్తె కడియం కావ్యకు ఎంపీ టికెట్ ఇచ్చింది. దీంతో కడియం శ్రీహరి తన కూ తురు కావ్యతో కలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ముఖ్య నా యకులను కలిసి తమ గెలుపునకు సహకరించాలని కోరుతూనే నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాజకీయాలకు కొత్త అయిన కడియం కావ్యను కేడర్‌లోకి తీసుకెళ్తూ జోష్ నింపుతున్నారు. కావ్య ఈ నెల 24న నామినేషన్ దాఖలు చేయడంతో పాటు సాయం త్రం 4గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనే మడికొండ బహిరంగ సభ ద్వారా సత్తా చాటాలని కాంగ్రెస్ ప్రయత్నాలు మొదలుపెట్టింది.

# మహానదిలో పడవ బోల్తా.. మహిళ సహా నలుగురు మృతి

ఒడిశా : ఒడిశాలోని ఝార్సుగూడ జిల్లాలో విషాదం చోటుచేసుకున్నది. సుమారు 50 మంది ప్రయాణిస్తున్న ఓ పడవ ఆకస్మాత్తుగా మహానదిలో బోల్తా పడింది. దీంతో నలుగురు మరణించారు. ముగ్గురు పిల్లలతో సహా మరో ఏడుగురు గల్లంతయ్యారు. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ ఘటనలో నలుగురు మరణించగా, ముగ్గురు పిల్లలతో సహా ఏడుగురు గల్లంతయ్యారు. మఅతుల్లో ఒక మహిళ ఉన్నది. గల్లంతైన వారికోసం గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. శుక్రవారం రాత్రి పొద్దుపోవడంతో గాలింపు చర్యలకు ఆటంకి ఏర్పడిందని, శనివారం ఉదయం నుంచి ఓడీఆర్ఏఎఫ్ బఅందాలు గల్లంతైనవారికోసం గాలిస్తున్నాయని జిల్లా కలెక్టర్ కార్తికేయ గోయల్ చెప్పారు. ప్రమాద ఘటనపై ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ స్పందించారు. నలుగురు మఅతిచెందడం పట్ల విచారం వ్యక్తంచేశారు. ఆయా కుటుంబాలకు రూ. 4 లక్షల పరిహారం అందజేస్తామని ప్రకటించారు. దీంతోపాటు రక్షించిన వారికి సరైన చికిత్స అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.



## అడవులను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడాల్సిందే...!



**న్యూఢిల్లీ :** పర్యావరణ పరిరక్షణ, అడవులు, వన్యప్రాణుల రక్షణకు ఉద్దేశించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 48(ఏ)కు పౌరుల జీవించే హక్కుతో ప్రత్యక్ష సంబంధం ఉందని సుప్రీంకోర్టు తెలిపింది. దేశాన్ని, ప్రపంచాన్ని వాతావరణ మార్పుల దుష్ప్రభావాల నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు అడవులను రక్షించాలని స్పష్టం చేసింది. తెలంగాణలోని వరంగల్ జిల్లాలో ఉన్న కొంపల్లి గ్రామంలో 1980ల నుంచి అటవీ భూమిని సొంత భూమిగా మార్చుకొనేందుకు ప్రయత్నిస్తున్న అబ్దుల్ ఖాసిం అనే వ్యక్తితో కలసి అధికారులు కుమ్మక్కు కావడంపై మండిపడింది. ఈ విషయంలో విరుద్ధమైన వైఖరి తీసుకున్నందుకు తెలంగాణ ప్రభుత్వానికి రూ. 5 లక్షల జరిమానా విధించింది. ఈ మేరకు జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది.

## ఇజ్రాయెల్‌కు ఇరాన్ వార్నింగ్....!



**టెహ్రాన్ :** తమ భూభాగంపై డ్రోన్లతో దాడికి పాల్పడిన ఘటనపై ఇరాన్ విదేశి వ్యవహారాల శాఖ మంత్రి హెూస్సేన్ అమిరాబ్డోల్లాహియాన్ ఇజ్రాయెల్‌ను హెచ్చరించారు. డ్రోన్ దాడులను ఇజ్రాయెల్ ప్రతీకారంతో చేసినట్లు అయితే తాము కూడా అంతకుమించి ప్రతిదాడులు చేస్తామని అన్నారు. శుక్రవారం జరిగిన డ్రోన్ దాడులకు సంబంధించి పూర్తి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఇరాన్‌లోని ఇస్ఫహాన్ సిటీ వైమానిక స్థావరం, అణు కార్యక్రమాల ప్రాంతంలోకి చొచుకొచ్చినవి డ్రోన్లు కాదని.. అవి పిల్లలు ఆడుకునే బొమ్మలు అని ఎద్దేవా చేశారు. 'ఈ డ్రోన్ల దాడికి ఇజ్రాయెల్‌తో సంబంధాలు ఉన్నట్లు ఇంకా నిర్ధారణ కాలేదు. ఈ ఘటనపై ఇరాన్ దర్యాప్తు చేపట్టింది. డ్రోన్ దాడులకు సంబంధించి మీడియాలో వచ్చే కథనాల్లో స్పష్టత లేదు. ఇరాన్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ ప్రతీకారంగా డ్రోన్ దాడులకు పాల్పడినట్లు నిర్ధారణ అయితే వెంటనే అంతకు మించి మేము ప్రతిదాడులను చేపడతాము. అలా కాకపోతే మేము ఇక్కడితో ముగిస్తాం' అని హెూస్సేన్ అమిరాబ్డోల్లాహియాన్ అన్నారు. నిన్న అమెరికా తయారీ ఎఫ్-14 టామ్‌క్యాట్స్ యుద్ధవిమానాలు ఉన్న ఇరాన్‌లోని ఇస్ఫహాన్ సిటీ వైమానిక స్థావరం, అణు కార్యక్రమాల ప్రాంతం వద్ద శుక్రవారం ఉదయం భారీ పేలుడు శబ్దాలు వినిపించాయి. అయితే ఇస్ఫహాన్ నగర గగనతలంలో చక్కర్లు కొడుతున్న డ్రోన్లను కూల్చేశామని, దాడిని విజయవంతంగా అడ్డుకున్నామని ఇరాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక.. ఇరాన్‌పై దాడి పని ఇజ్రాయెల్‌దేనని అమెరికా సైన్యాధికారులు ప్రకటించటంలో వెలుగులోకి వచ్చింది. ఇరాన్‌లోని ఇస్ఫహాన్ సిటీ వైమానిక స్థావరం, అణు కార్యక్రమాల ప్రాంతంలోకి చొచుకొచ్చినవి డ్రోన్లు కాదని.. అవి పిల్లలు ఆడుకునే బొమ్మలు అని ఎద్దేవా చేశారు. 'ఈ డ్రోన్ల దాడికి ఇజ్రాయెల్‌తో సంబంధాలు ఉన్నట్లు ఇంకా నిర్ధారణ కాలేదు. ఈ ఘటనపై ఇరాన్ దర్యాప్తు చేపట్టింది.

## పాలస్తీనా పూర్తి లసభ్యత్వానికి మళ్లీ మోకాలడ్డిన అమెరికా..!




**న్యూయార్క్ :** ఐక్యరాజ్యసమితిలో పాలస్తీనాకు పూర్తి సభ్యత్వ గుర్తింపునిచ్చే తీర్మానాన్ని అమెరికా వీటో చేసింది. పాలస్తీనా అభ్యర్థన మేరకు 192 దేశాలతో కూడిన ఐరాస జనరల్ అసెంబ్లీ ఆమోదించి పంపిన తీర్మానంపై శుక్రవారం భద్రతామండలిలో ఓటింగ్ నిర్వహించగా 15 మంది సభ్యులకు 12 మంది దీనికి అనుకూలంగా ఓటు వేశారు. బ్రిటన్, మరో దేశం ఓటింగ్‌కు గైర్హాజరయ్యాయి. అమెరికా ఈ తీర్మానాన్ని వీటో చేసింది. ఈ విషయంలో తాను ఎక్కడ ఒంటరిపాటు అవుతానోనన్న దాంతో అమెరికా భద్రతా మండలిలోని రెండు దేశాలపై ఒత్తిడి తెచ్చి ఓటింగ్‌కు అవి గైర్హాజరయ్యేలా చూసుకుంది. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న ఊచకోతకు అమెరికా వత్తాసు పలుకుతోందనడానికి ఇది మరొక నిదర్శనం. రెండు దేశాల ఏర్పాటే పాలస్తీనా సమస్యకు పరిష్కారం అన్న సూత్రానికి అనుకూలమని చెప్పే అమెరికా, ఇప్పుడీ తీర్మానాన్ని వీటో చేయడం దాని ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని పాలస్తీనా లిబరేషన్ అథారిటీ విమర్శించింది. అమెరికా వీటో చేయడాన్ని ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి కట్జ్ స్వాగతించగా అనేక దేశాలు తీవ్రంగా ఖండించాయి. అమెరికా వీటోచేయడాన్ని దారుణమైన దూకుడు చర్యగా పాలస్తీనా అభివర్ణించింది. ఈ చర్యతో పాలస్తీనా ప్రాంతాన్ని మరింత అగాధంలో నెట్టేవేసిందని పాలస్తీనా అథారిటీ అధ్యక్షులు మహ్మద్ అబ్బాస్ కార్యాలయం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా చర్యను అనైతికమని, అనమర్ధనీయమని ఖండించింది. తీర్మానం ఆమోదించకపోయినా ఇదేమీ తన సంకల్పాన్ని నీరుగార్చలేదని ఐక్యరాజ్య సమితిలో పాలస్తీనా రాయబారి రియాద్ మన్సూర్ వ్యాఖ్యానించారు. తమ ప్రయత్నాలను ఆపు చేయబోమన్నారు. పాలస్తీనా దేశం ఏర్పడడం అనివార్యమన్నారు. ఇది వాస్తవమన్నారు. ఖతార్, ఈజిప్ట్, టర్కీలు కూడా అమెరికా చర్యను తీవ్రంగా ఖండించాయి. పాలస్తీనాకు తాము అండగా వుంటామని ప్రకటించాయి. తీర్మానం విషయంలో ఇంతకన్నా భిన్నంగా వుంటుందని తాము ఊహించలేదని పేర్కొన్నాయి.


## శరద్ పవార్ వైపు దూసుకొచ్చిన మైక్రోఫోన్...!

**పుణె :** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్‌పీ) అధినేత శరద్ పవార్ ఓ సభలో మాట్లాడుతుండగా ఆయన వైపు మైక్రోఫోన్ ఒకటి దూసుకురావడం చిన్నపాటి కలకలం రేపింది. విలేకరి ఒకరు దానిని విసరగా...శరద్ పవార్ వెంట ఉన్న భద్రతాధికారి కొన్ని క్షణాల పాటు అతని వైపు ఆగ్రహంగా చూశారు. అయితే, ఆ పరికరం పవార్‌ను తాకక ముందే భద్రతా సిబ్బంది దానిని అడ్డుకున్నారు. బారామతి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతంలో ఈ ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తిలోకి వచ్చింది. బారామతి లోక్‌సభ స్థానంలో ఎన్సీపీ (ఎస్‌పీ) తరఫున శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే బరిలో ఉన్నారు. ఆమెకు పోటీగా మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ పోటీ చేస్తున్నారు. మైక్రోఫోన్ ఘటనపై విచారణ జరిపిన పోలీసులు....స్థానిక విలేకరికి ఎలాంటి దురుద్దేశాలు లేవంటూ క్లీన్‌చిట్ ఇచ్చారు.



## నా భార్య ఆహారంలో టాయిలెట్ క్లీనర్ కలుపుతున్నారు..!

### – ఇమ్రాన్‌ఖాన్



**ఇస్లామాబాద్ :** జైల్లో ఉన్న పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ సంచలన ఆరోపణలు చేశారు. తన భార్య బుష్రా బీబీకి టాయిలెట్ క్లీనర్ కలిపిన ఆహారం ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విషపూరిత ఆహారం తిన్న వెంటనే ఆమె కడుపునొప్పితో బాధపడుతున్నారని, ఆరోగ్యం క్షీణిస్తోందన్నారు. 190 మిలియన్ల పౌండ్ల అవినీతి కేసు విచారణలో భాగంగా ఆయన న్యాయమూర్తి ఎదుట ఈ ఆరోపణలు చేశారు. ఆమెకు తగిన వైద్యపరీక్షలు చేయించడం లేదని, తాను ఎవరితోనూ మాట్లాడే పరిస్థితి లేకుండా అదనంగా బ్యారెల్స్ ఏర్పాటు చేశారన్నారు. అలాగే కస్టడీలో ఉన్నప్పుడు మీడియాతో మాటలు తగ్గించుకోవాలని విచారణ సందర్భంగా ఇమ్రాన్‌కు న్యాయమూర్తి సూచించారు. తన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నందున స్పష్టత ఇవ్వడం కోసం తాను వారితో మాట్లాడుతున్నట్టు మాజీ ప్రధాని తన వాదన వినిపించారు. ఇదిలా ఉంటే.. కొద్దిరోజుల క్రితం కూడా ఇమ్రాన్ ఇదే తరహా ఆరోపణలు చేశారు. బుష్రా అరెస్టుకు ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ కారణమని వ్యాఖ్యలు చేశారు. ఆమెకు శిక్ష విధించిన న్యాయమూర్తే తనతో మాట్లాడినట్లు తెలిపారు. ఒకవేళ తన భార్యకు ఏదైనా జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. తాను బతికున్నంత వరకు మునీర్‌ను వదిలిపెట్టేది లేదని వార్నింగ్ ఇచ్చారు. ఆయన తీసుకుంటున్న రాజ్యాంగ విరుద్ధ, అక్రమ నిర్ణయాలను బహిర్గతం చేస్తానన్నారు. బుష్రా ప్రస్తుతం ఓ అవినీతి కేసులో శిక్ష అనుభవిస్తున్నారు. ఇస్లామాబాద్ శివారులోని నివాసంలో గృహనిర్బంధంలో ఉన్నారు.

తన భార్య బుష్రా బీబీకి టాయిలెట్ క్లీనర్ కలిపిన ఆహారం ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విషపూరిత ఆహారం తిన్న వెంటనే ఆమె కడుపునొప్పితో బాధపడుతున్నారని, ఆరోగ్యం క్షీణిస్తోందన్నారు. 190 మిలియన్ల పౌండ్ల అవినీతి కేసు విచారణలో భాగంగా ఆయన న్యాయమూర్తి ఎదుట ఈ ఆరోపణలు చేశారు.

## మైండ్ గేమ్‌తో ప్రజలను మాయ చేయొచ్చా...!

పార్లమెంట్ ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రకటనలు ప్రజలతో 'మైండ్ గేమ్' ఆడేలా కనిపిస్తున్నాయి. ప్రజలను గందరగోళానికి గురి చేసి ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు ఉన్నాయి. అయితే తెలంగాణ ఓటర్లు అన్ని పార్టీలను నిశితంగా గమనిస్తున్నారు. నాయకుల మాటల్లోని అంతరార్థాలను గుర్తిస్తున్నారు. వాస్తవాలను గుర్తించి.. వాటిని సోషల్ మీడియా ద్వారా ప్రచారం సైతం చేస్తున్నారు. అయితే ఏ పార్టీ నేతల మాటలు తెలంగాణ ప్రజలు నమ్మారనేది మాత్రం పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వచ్చాకనే తేలనుంది. 'నాతో 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారు.. ఏడాది తర్వాత ఈ ప్రభుత్వం ఉండదు' ఇటీవల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలివి.. 'కాంగ్రెస్ సర్కారు ఎక్కువ రోజులు ఉండదు.. రేవంత్ రెడ్డి సీఎంగా కొనసాగే అవకాశాలు తక్కువ'... ఇవీ బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి కామెంట్స్... 'బీఆర్ఎస్ఎల్పీ త్వరలోనే 'హస్తం'లో విలీనమవుతుంది. బీజేపీ ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు..' కాంగ్రెస్ నేతల లీకులివి.. పార్లమెంట్ ఎన్నికల వేళ ఆయా పార్టీల నేతలు చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలను మాయ చేసేలా ఉన్నాయి. అయితే ఇవన్నీ కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి జనాన్ని గందరగోళంలో పడేసే ఉద్దేశ్యంతోనే చేస్తున్నట్టు కనిపిస్తున్నాయి. కేసీఆర్ పట్ల సాఫ్ట్ కార్నర్‌గా ఉంటారనే పేరున్న కిషన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షుడిగా రెస్పాన్సిబిలిటీస్ తీసుకున్నాక.. కాంగ్రెస్ సరికొత్త ప్రచారాన్ని తెరపైకి తీసుకొచ్చింది. కేసీఆర్ సూచన మేరకే కిషన్ రెడ్డికి పదవి అప్పగించారని ప్రచారం మొదలుపెట్టింది. బీఆర్ఎస్.. బీజేపీకి 'బీ' టీమ్ అని, అందుకే బండి సంజయ్‌ను తప్పించి.. ఆయనను ఎంపిక చేశారని పదేపదే చెప్పింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కవితను అరెస్టు చేయకపోవడం ఇందుకు నిదర్శనంగా చూపించింది. ఈ ప్రచారాన్ని ప్రజలు నమ్మినట్టు కనిపించారు. బీఆర్ఎస్‌పై కోపంతో అప్పటి వరకు బీజేపీ వైపు నిలిచిన వాళ్లు కాంగ్రెస్ వైపు మళ్లడం ప్రారంభించారు. బీజేపీకి సపోర్ట్ చేస్తే మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఆందోళన చెందారు. దీంతో వన్ సైడెడ్‌గా కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచారు. ఫలితంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పవర్ లోకి వచ్చింది. బీజేపీ తీవ్రంగా నష్టపోయింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ నేతలు ఆ పార్టీపై వైపు దృష్టి సారించారు. సీనియర్ ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఎంతోమంది బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో, బీజేపీలో చేరిపోయారు. కీలక నేతలు మెల్లమెల్లగా పార్టీని వీడుతున్నారు. దీంతో పార్టీ బలహీనం కాకుండా ఉండటానికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ కాలం ఉండదని బీఆర్ఎస్ ప్రచారం మొదలుపెట్టింది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు పదేపదే ఈ అంశాన్ని లేవనెత్తడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. ఒకసారి తమతోనే ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని చెప్పడం, రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారని మరోసారి చెప్పడం, బీజేపీయే ప్రభుత్వాన్ని పడగొడుతుందని పేర్కొంటుండడం ప్రజలను గందరగోళంలో పడేస్తున్నది. 'అబ్ కీ బార్.. చార్ సౌ పార్' నినాదంతో లోక్ సభ ఎన్నికలకు వెళ్తున్న బీజేపీ తెలంగాణలో డబుల్ డిజిట్ సీట్లను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన అనుభవంతో ముందుగా బీజేపీకి బీఆర్ఎస్ 'బీ-టీమ్' అనే మచ్చను తొలగించాలనుకుంటున్నది. తద్వారా రాష్ట్ర ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకం పెరుగుతుందని భావిస్తున్నది. అందులో భాగంగానే ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితను అరెస్ట్ చేశారనే ప్రచారం సైతం జరుగుతున్నది. అంతేకాకుండా బీజేపీ నేతలు ఏక కాలంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ను కలిపి విమర్శించారు. ఆ పార్టీల మధ్య అంతర్గత అవగాహన ఉందని ఆరోపిస్తున్నారు. ప్రచారంలో ఎక్కువ శాతం ప్రధాని మోడీ పైనే ఆధారపడుతున్నా.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ కాలం ఉండదంటూ కిషన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి వంటి నేతలు పదేపదే మాట్లాడుతున్నారు. బీజేపీ ఎమ్మెల్యేలను చేర్చుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని హెచ్చరిస్తున్నారు. పనిలో పనిగా బీఆర్ఎస్ అవినీతిని సైతం లేవనెత్తుతున్నారు. తద్వారా తమకు ఏ పార్టీతోనూ ఎలాంటి అంతర్గత అవగాహన లేదని ప్రజల్లో తీసుకెళ్లి.. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని భావిస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లో 15 స్థానాలను గెలవాలని టార్గెట్ గా పెట్టుకున్నది. ఇందుకోసం విపక్షాలను వీక్ చేసేలా అడుగులు వేస్తున్నది. ముందుగా బీఆర్ఎస్‌ను టార్గెట్ చేసి అందులోని ఎంపీ, ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్పించుకుంటున్నది. పనిలో పనిగా బీజేపీకి చెందిన నేతలకు సైతం ద్వారాలు తెరిచింది. బలమైన అభ్యర్థులు దొరకని చోట ఇతర పార్టీల నేతలను చేర్పించుకొని టికెట్లు ఇచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే బీఆర్ఎస్.. బీజేపీకి బీ టీమ్ అని ప్రచారం చేస్తున్నది. అందుకే రెండు పార్టీల నాయకులు తమ ప్రభుత్వం ఏడాది కూడా ఉండదంటూ వ్యాఖ్యలు చేస్తున్నారని, ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపిస్తున్నది. ప్రజల్లో సింపతీ కోసం ప్రయత్నిస్తున్నది. ప్రజలతో మైండ్ గేమ్ ఆడేలా అన్ని పార్టీలు చేస్తున్న ఈ ప్రకటనలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. నాయకుల మాటల అంతరార్థాన్ని గుర్తిస్తున్నారు. ఏ పార్టీ నేతల మాటలు తెలంగాణ ప్రజలు నమ్మారనేది మాత్రం పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వచ్చాకనే తేలనుంది. వాటిని సోషల్ మీడియా ద్వారా ప్రచారం సైతం చేస్తున్నారు. అయితే ఏ పార్టీ నేతల మాటలు తెలంగాణ ప్రజలు నమ్మారనేది మాత్రం పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వచ్చాకనే తేలనుంది.

# కారణం లేకుండా ముక్కు నుంచి రక్తం వస్తుందా...?






కొంతమందికి ఉన్నట్టుంది ఒక్కసారిగా ముక్కునుంచి రక్తం వస్తూ ఉంటుంది. అయితే కొంతమందికి ముక్కు నుండి రక్తస్రావం చాలా సాధారణం. అయితే కొన్నిసార్లు అది భయానకంగా ఉండవచ్చు. ముక్కు నుండి రక్తస్రావం రెండు రకాలు. ముక్కు ముందు భాగంలో ఉన్న రక్త నాళాల నుండి రక్తస్రావం జరిగినప్పుడు ముందు ముక్కు నుండి రక్తం వస్తుంది. అదేవిధంగా ముక్కు వెనుక భాగంలో ఉన్న రక్త నాళాల నుండి రక్తస్రావం జరిగినప్పుడు పృష్ఠ ముక్కు నుండి రక్తస్రావం సంభవించవచ్చు. అలాగే హిమోఫిలియా అనే వ్యాధి కారణంగా కూడా ముక్కునుంచి తరచూ రక్తం రావచ్చు. హిమోఫిలియా అంటే.. హిమోఫిలియా అనేది జన్యుపరమైన వ్యాధి. ఇది ప్రధానంగా మనిషి శరీరంలోని రక్తం పై ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి రక్తం త్వరగా గడ్డకట్టడం సాధ్యం కాదు. గాయం తగిలినప్పుడు రక్త ప్రవాహం అస్సలు ఆగదు. కొన్నిసార్లు రోగి తన ప్రాణాలని కూడా కోల్పోవలసి వస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 10,000 మందిలో ఒకరు దీని బారిన పడుతున్నారు. భారతదేశంలో హిమోఫిలియా.. భారతదేశంలో చాలా తక్కువ మంది మాత్రమే దీని బారిన పడుతున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ నివేదిక ప్రకారం భారతదేశంలో 80,000 - 100,000 వరకు తీవ్రమైన హిమోఫిలియా కేసులు ఉన్నాయని అంచనా. అయితే హిమోఫిలియా ఫెడరేషన్ ఇండియా (హెచ్ఎఫ్ఐ)లో నమోదైన మొత్తం కేసుల సంఖ్య కేవలం 19,000 మాత్రమే. హిమోఫిలియా లక్షణాలు.. సాధారణ గాయాలు, లోతైన గాయాల తర్వాత నిరంతర రక్తస్రావం కావడం, మలం/మూత్రంలో రక్తం కనిపించడం, కీళ్లలో నొప్పి, దృఢత్వం, ఎటువంటి కారణం లేకుండా ముక్కు నుండి రక్తస్రావం, భుజం లేదా మోకాలి పై గడ్డ ఏర్పడటం, చాలా కాలం పాటు తీవ్రమైన తలనొప్పి, విపరీతమైన అలసట హిమోఫిలియా వ్యాధి ప్రధాన లక్షణాలు.

# జీడిపప్పు కన్నా బలాన్నిచ్చే పప్పులు.....!



అధిక శక్తి, అధిక బలం కలిగి ఉండే ఆహారాలు అనగానే మనకు ముందుగా గుర్తుకు వచ్చేవి బాదంపప్పు, జీడిపప్పు, పిస్తా పప్పు, వాల్ నట్స్. వీటిలో విటమిన్ ఇ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, అల్ఫాలెనోనిక్ యాసిడ్ వంటి ఉంటాయని వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందని అలాగే వీటిని తీసుకోవడం వల్ల మనం ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చన్న సంగతి మనకు తెలిసిందే. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, సన్నగా ఉన్న వారు, ఎక్కువగా కష్టపడే వారు, బాడీ బిల్డింగ్ చేసే వారు ఈ గింజలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ గింజలు మన ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికి ఇవి అధిక ధరలతో కూడుకున్నవి. వీటి ధర కిలో 1000 రూ. పైగా ఉంటుంది. వీటిని కొనుగోలు చేసి కుటుంబంలో అందరూ తినలేరు. అలాంటి వారు వీటికి బదులుగా ఇతర గింజలను కూడా తీసుకోవచ్చు. ఈ గింజలు బాదంపప్పు, జీడిపప్పు అంత శక్తిని, బలాన్ని కలిగి ఉండడంతో పాటు వాటి కంటే చాలా తక్కువ ధరలో లభిస్తాయి. ఇందులో మొదటిది పుచ్చగింజల పప్పు. స్వీట్ లలో, వంటలల్లో ఈ పప్పును ఎక్కువగా వాడుతూ ఉంటారు. ఇవి తక్కువ ధరలో మనకు లభిస్తాయి. అలాగే 100గ్రాముల పుచ్చగింజల పప్పులో 628 క్యాలరీల శక్తి ఉంటుంది. జీడిపప్పు, పిస్తా పప్పు కంటే వీటిలో శక్తి ఎక్కువగా ఉంటుంది. అలాగే పుచ్చగింజల పప్పులో మిగిలిన వాటి కంటే ఎక్కువగా దాదాపు 34 శాతం ప్రోటీన్ ఉంటుంది. మేక మాంసం, కోడి మాంసం కంటే కూడా ఇందులో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. కనుక పుచ్చగింజల పప్పును నానబెట్టి తీసుకోవడం వల్ల ప్రోటీన్, శక్తితో పాటు మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది. ఇక రెండవది పొద్దు తిరుగుడు గింజల పప్పు. 100గ్రాముల పొద్దుతిరుగుడు గింజలపప్పులో 556 క్యాలరీల శక్తి ఉంటుంది. అలాగే 18 నుండి 20 శాతం ప్రోటీన్ ఉంటుంది. అలాగే వీటిలో ఇతర గింజల కంటే విటమిన్ ఇ ఎక్కువగా ఉంటుంది. 100గ్రాముల పొద్దుతిరుగుడు గింజలల్లో 35 మిల్లీగ్రాముల విటమిన్ ఇ ఉంటుంది. జుట్టు, చర్మం ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు త్వరగా వృద్ధాప్య ఛాయలు దరి చేరకుండా ఉండాలనుకునే వారు పొద్దుతిరుగుడు గింజలను తీసుకోవడం మంచిది. ఇక మూడవ పప్పు గుమ్మడి గింజల పప్పు. 100గ్రాముల గుమ్మడి గింజలపప్పులో 570 క్యాలరీల శక్తి, 30శాతం ప్రోటీన్ ఉంటుంది. అలాగే ఈ గింజలల్లో జింక్ ఎక్కువగా ఉంటుంది. మన శరీరానికి 7 మైక్రో గ్రాముల జింక్ అవసరమవుతుంది.

# కిడ్నీస్టోన్స్‌తో బాధపడుతున్నారా!




కిడ్నీ స్టోన్స్ సమస్యతో చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. ఇది సర్వసాధారణం ముఖ్యంగా ఈ సమస్య ఎక్కువగా పురుషులలో ఉంటుంది. అయితే ఇలా కిడ్నీల్లో రాళ్లు రావడానికి ముఖ్య కారణం ఎక్కువగా వాటర్ తీసుకోకపోవడం, మంచి ఆహారం తీసుకోకపోవడం అందువలన వైద్యులు మంచి పోషక విలువలు ఉన్న ఫుడ్ తీసుకోవాలని చెబుతుంటారు. అంతే కాకుండా కుంటుంబం చరిత్ర వలన కూడా వస్తాయి. అలాగే ఉప్పు అధికంగా తీసుకోవడం వలన కూడా ఈ సమస్య వస్తుంది. ఇక మూత్రపిండాల్లో రాళ్లు ఉంటే కనిపించే ప్రారంభ లక్షణాలు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం. కిడ్నీల్లో రాళ్లు ఉంటే పొట్ట దిగువన లేదా ఎవగువ భాగంలో శరీరంలో వెనుక భాగంలో విపరీతమైన నొప్పివస్తుంది. మూత్ర విసర్జన చేసే సమయంలో కూడా నొప్పి, ఇబ్బందిగా అనిపించడం జరుగుతుందంట. అంతే కాకుండా మూత్రం రంగు మారడం, వాంతులు, వికారం, చలి జ్వరం లాంటి లక్షణాలు ఏవి కనిపించినా అవి కిడ్నీస్టోన్స్ ప్రారంభ లక్షణాలే అంటున్నారు వైద్యులు. ఈ లక్షణాలు కనిపిస్తే అస్సలే నెగ్లెట్ చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించాలంట. లేకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందంటున్నారు నిపుణులు.

# అధిక కొవ్వు వల్ల వచ్చే సమస్యలు!




శరీరంలో ఎక్కువ కొవ్వు ఉంటే చాలా సమస్యలు వస్తాయి. అందుకే ఉదయం లేచిన తర్వాత నుంచి పరుగులు, రన్నింగ్ లు అంటూ చాలా కష్టపడతారు చాలా మంది. కొందరు ఏకంగా ఫుల్ డైట్ లో ఉంటారు. శరీరంలో కొవ్వు పెరిగితే దాన్ని కరిగించడం చాలా కష్టమే. ఒక్కసారి కొవ్వు వచ్చిందంటే కొవ్వు తగ్గించుకోవడానికి కష్టపడే వారిని చూస్తే వామ్మో కొవ్వు అని భయపడాల్సిందే. చెప్పడానికి సింపుల్ గా ఉన్న ఆ బాధ బరిస్తేనే అర్థం అవుతుంది. మరి ఈ కొవ్వు వల్ల వచ్చే సమస్యలు ఏంటో తెలుసుకుంటే మరింత టెన్షన్ అవుతుంది.. ఈ రోజుల్లో అధిక కొలెస్ట్రాల్ పెద్ద సమస్యగా మారుతుంది. దీని వల్ల కొందరు ప్రాణాంతక సమస్యలను కూడా ఎదుర్కొంటున్నారు. నిశ్చల జీవన శైలి, చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వంటి సమస్యల వల్ల అధికంగా కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అయితే శరీర పనితీరుకు కొలెస్ట్రాల్ అవసరం. కానీ ఇందులో మంచి, చెడు కొలెస్ట్రాల్ లు ఉంటాయి. ఏదైనా ఉండాల్సిన పాళ్లల్లో ఉంటేనే శరీరానికి మంచిది. ఇక రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే ఆరోగ్య సమస్యలు మరింత వచ్చే ఆస్కారం ఉంది. శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువైతే లోపలి కండరాలల్లో తిమ్మిరి వస్తుందని, శరీర భాగాలు బలహీనంగా మారుతాయి అంటున్నారు నిపుణులు. గుండె కండరాలకు ఆక్సిజన్ సరఫరా తగ్గి, హార్ట్ అటాక్ వచ్చే ఆస్కారం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇక మెదడుకు సరఫరా అయ్యే రక్తంపై ప్రభావం పడి తలనొప్పి, మతిమరుపు వంటి సమస్యలు వస్తాయట. అంతేకాదు గ్యాస్, అజీర్ణం, చర్మంపై దురద, మగవారిలో లైంగిక శక్తి, మంట, వీర్యకణాలు తగ్గడం వంటి సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. కొలెస్ట్రాల్ ఉండే ఆహార పదార్థాలను తక్కువ తీసుకోవడం వల్ల ఈ సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు. తక్కువ కొలెస్ట్రాల్ ఆహారాలను మాత్రమే తీసుకోవాలి.

# ఆల్కహాల్ మానేయలేకపోతున్నారా...?



ఆల్కహాల్ వినియోగానికీ, కాలేయ ఆరోగ్యానికి దగ్గర సంబంధం ఉంది. ఎవరైతే ఆల్కహాల్‌ను అధికంగా తాగుతారో వారి కాలేయం త్వరగా చెడిపోయే అవకాశం ఉంటుంది. అధిక మొత్తంలో ఆల్కహాల్ తీసుకోవడం కేవలం కాలేయ ఆరోగ్యాన్నే కాదు, ఇతర ప్రధాన అవయవాల పనితీరును తగ్గిస్తుంది. ముఖ్యంగా ఆల్కహాల్ సంబంధిత కాలేయ వ్యాధులు వచ్చే అవకాశం పెరుగుతుంది. కాలేయం వ్యాధి ఏడాదికి రెండు మిలియన్ల మంది మరణించడానికి కారణం అవుతుంది. వీరిలో నాలుగు శాతం మంది కేవలం ఆల్కహాల్ కారణంగానే కాలేయ వ్యాధి బారిన పడి మరణిస్తున్నారు. అంటే ప్రతి 25 మందిలో ఒకరు ఆల్కహాల్ కారణంగానే ప్రాణాలు కోల్పోతున్నారు. మన దేశంలో మద్యపాన సంబంధిత కాలేయ వ్యాధుల వల్ల, దీర్ఘకాలిక కాలేయ వ్యాధుల వల్ల మరణిస్తున్న వారి సంఖ్య ఇతర దేశాలతో పోలిస్తే రెండు శాతం కంటే ఎక్కువగా ఉంది. అందుకే ఆల్కహాల్ ను పూర్తిగా మానేయాల్సిన అవసరం ఉంది. ఎంతగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ మద్యం మానలేక ఎంతోమంది ఆ అలవాటును కొనసాగిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురిలో ఒకరు ఆల్కహాల్ తాగుతున్నారు. దీనివల్ల ఆల్కహాల్ సంబంధిత ఆరోగ్య సమస్యలతో మరణిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ఆల్కహాల్ మన శరీరంపై అనేక రకాలుగా ప్రభావాన్ని చూపిస్తుంది. ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. ఆల్కహాల్ తాగినప్పుడు అది పొట్ట, చిన్న పేగు గోడల ద్వారా రక్త ప్రవాహంలోకి కలిసిపోతుంది. అక్కడ నుంచి మెదడుకు చేరి కేంద్ర నాడీ వ్యవస్థ పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఆల్కహాల్ జీర్ణాశయంతర పేగులను ఇబ్బంది పెడుతుంది. పొట్ట, పేగుల లైనింగ్‌ను చికాకు పెడుతుంది. పొట్టలో పుండ్లు, అల్సర్లు వచ్చే అవకాశం ఉంది. అలాగే శరీరానికి కావాల్సిన పోషకాలను గ్రహించే శక్తిని కూడా తగ్గిస్తుంది. దీనివల్ల ఆల్కహాల్ తాగే వారిలో విటమిన్ బి12, ఫోలేట్ వంటివి లోపించే అవకాశం ఉంది. ఆల్కహాల్ మానసిక ఆరోగ్యం పై కూడా ప్రభావాన్ని చూపిస్తుంది. ఆనందం, విశ్రాంతి వంటివి దొరకనివ్వదు. నిరాశ, ఆందోళన వంటి డిజార్డర్లను పెంచుతుంది. ఆత్మహత్య ఆలోచనలు కూడా ఎక్కువగానే ఉంటాయి. అందుకే ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం మద్యపానాన్ని పూర్తిగా మానేయాలి. దీనికి బానిసలైన వాళ్ళు పూర్తిగా మద్యపానాన్ని మానలేక ఇబ్బంది పడుతున్నారు. అలాంటి వారు మితంగా తాగడం అలవాటు చేసుకోవాలి. తక్కువ ఆల్కహాల్ కంటెంట్ ఉండే లైట్ బీర్, వైన్ వంటివి ఎంచుకొని తాగడం మంచిది. ఇవి కూడా ఆరోగ్యానికి ఎంతో కొంత హాని చేసినా... పూర్తి మద్యం తాగే కన్నా వీటిని కలిపి తాగడం ఆరోగ్యానికి కొంత నయం. ఆల్కహాల్ తాగేటప్పుడు పుష్కలంగా నీరును తాగండి. దీనివల్ల శరీరం నిర్జలీకరణానికి గురి కాకుండా ఉంటుంది. శరీరం నుండి టాక్సిన్లు కూడా బయటకి పోతాయి. కాలేయంపై ఒత్తిడి కూడా తగ్గుతుంది.

# క్యాబేజీ తింటే ఎన్ని లాభాలో తెలుసా?



క్యాబేజీని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయంటున్నారు నిపుణులు. క్యాబేజీలో పోషకాలు అధికంగా ఉంటాయి. క్యాబేజీలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా నిండి ఉంటాయి. ముఖ్యంగా ఇందులో ఫైబర్, విటమిన్లు కె మరియు సి ఎక్కువగా ఉంటాయి. ఇవన్నీ జీర్ణక్రియ, రోగనిరోధక వ్యవస్థ మద్దతు, ఎముకల ఆరోగ్యానికి సహాయపడతాయి. క్యాబేజీని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు, అనేక రకాల క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. క్యాబేజీలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది హైడ్రేషన్, బరువు నిర్వహణకు సరైన ఆహారంగా ఉపయోగపడుతుంది. క్యాబేజీని క్రమం తప్పకుండా మీ ఆహారంలో చేర్చుకోవటం వల్ల మంచి పోషకాలు అందుతాయి. 1. మధుమేహం: క్యాబేజీలోని యాంటీహైపెర్గ్లైసీమిక్ లక్షణాలు డయాబెటిక్ నెఫ్రోపతీని తగ్గిస్తాయి. అదనంగా, ఇది మధుమేహాన్ని తగ్గిస్తుంది. రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది. 2. క్యాన్సర్ నివారణ: క్యాబేజీలోని గ్లూకోసినోలేట్స్, ఇతర కూరగాయలలో సల్ఫర్ కలిగిన సమ్మేళనాలు ఉంటాయి. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది. ఇది కొన్ని క్యాన్సర్లను నివారిస్తుంది. 3. మెరుగైన జీర్ణక్రియ: క్యాబేజీలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది. కడుపు, పేగు లైనింగ్‌ను బలపరుస్తుంది. కడుపు పూతలని నయం చేయడంలో సహాయపడుతుంది. తద్వారా జీర్ణక్రియకు సహాయపడుతుంది. కేలరీలు తీసుకోవడం తగ్గిస్తుంది.

# అఫీషియల్ రిలీజ్ డేట్ ఆగయా

వైజయంతి మూవీస్‌లో రూపొందుతున్న బిగ్గెస్ట్ మూవీ కల్కి 2898 పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వైజయంతి మూవీస్ లో రూపొందుతున్న బిగ్గెస్ట్ మూవీ కల్కి 2898పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరపైకి రాబోతున్న ఈ సినిమాలో ప్రభాస్ నెవ్వర్ బిఫోర్ అనే క్యారెక్టర్ లో కనిపించబోతున్నాడు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్ కూడా సినిమాపై అంచనాల స్థాయిని పెంచింది. తప్పకుండా సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తుంది అని ఓ వర్గం ఫ్యాన్స్ అయితే ఎంతో నమ్మకంతో ఉన్నారు. ప్రభాస్ రాజా డీలక్స్ ఫైనల్ గా 'రాజా సాబ్' అయితే ఈ సినిమా విడుదల డేట్ పై ముందుగానే ఇండస్ట్రీలో ఒక బలమైన టాక్ వినిపించింది. ఇక అనుకున్నట్లే సెంటిమెంట్ డేట్ కు రాబోతుంది అని చిత్ర యూనిట్ కూడా అఫీషియల్ గా క్లారిటీ ఇచ్చింది. వైజయంతి మూవీస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్ కీలకమైన పాత్రలో కనిపించనుండగా కమల్ హాసన్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించబోతున్నట్లు ఒక హింట్ ఇచ్చిన విషయం తెలిసిందే. అలాగే దీపిక పదుకొనే ప్రభాస్ కి జోడిగా కనిపించబోతోంది. ఇక ఈ సినిమా 2024 మే 9వ తేదీన రాబోతున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ఒక ఆసక్తికరమైన పోస్టర్ తో క్లారిటీ ఇచ్చింది. పోస్టర్లో ప్రభాస్ చాలా పవర్ఫుల్ గా కనిపిస్తూ ఉన్నాడు. ప్రభాస్ గతంలో ఎప్పుడూ లేనంత యోధుడి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది ట్రైలర్ ఎలా ఉందంటే ఇక ఇప్పుడు ఈ అప్డేట్ ద్వారా సినిమాపై మరింత అంచనాలు పెరిగాయి తప్పకుండా సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద సరికొత్త సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది అని చిత్ర యూనిట్ నమ్మకంతో ఉంది. ఇక ఈ సినిమాను కేవలం ఇండియన్ లాంగ్వేజెస్ లోనే కాకుండా వివిధ భాషలలో పాన్ వరల్డ్ రేంజ్ లో విడుదల చేయాలి అని వైజయంతి మూవీ ఆలోచిస్తోంది. ఇక సినిమాకు ప్రమోషన్స్ కు తగ్గట్టుగానే రిలీజ్ డేట్ పై కూడా క్లారిటీ ఇచ్చేశారు. కల్కి సినిమా టైం ట్రావెల్ నేపథ్యంలో ఉండబోతుంది అని కూడా అప్డేట్స్ ద్వారా చిత్ర యూనిట్ చెబుతోంది. నిన్న మొన్నటి వరకు అప్డేట్స్ కూడా అదే తరహాలో హైలెట్ చేస్తూ వచ్చారు. ఇక ఇప్పుడు మొత్తానికి సినిమా ఫ్యూచర్లోకి తీసుకువెళ్లబోతోంది అని రిలీజ్ డేట్ పై క్లారిటీ ఇచ్చారు. మరి ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో చూడాలి.





# ప్చ్.. ఇప్పుడు మీనాక్షి..!

త్రివిక్రం శ్రీనివాస్ దర్శకత్వంలో హీరోయిన్ ఛాన్స్ అంటే హీరోయిన్స్ అంతా కూడా వెంటనే ఓకే చెప్పే అవకాశం ఉంటుంది. త్రివిక్రం శ్రీనివాస్ దర్శకత్వంలో హీరోయిన్ ఛాన్స్ అంటే హీరోయిన్స్ అంతా కూడా వెంటనే ఓకే చెప్పే అవకాశం ఉంటుంది. అయితే సినిమాలో లీడ్ హీరోయిన్ గా ఛాన్స్ అంటే ఓకే కానీ సినిమాలో సెకండ్ హీరోయిన్ అంటే మాత్రం బాబోయ్ అనాల్సిన పరిస్థితి వచ్చింది. ముఖ్యంగా త్రివిక్రం సినిమాల్లో సెకండ్ హీరోయిన్ అంటే అది సైడ్ క్యారెక్టర్ కన్నా దారుణంగా ఉంటుందని చెప్పొచ్చు. ఆల్రెడీ ఇదివరకు వచ్చిన సినిమాల్లో ప్రూవ్ కాగా ఈరోజు వచ్చిన గుంటూరు కారంతో మరోసారి అది ప్రూవ్ అయ్యింది. హనుమాన్ సీక్వెల్.. అంత త్వరగా పూర్తిచేస్తారా? మహేష్ హీరోగా వచ్చిన గుంటూరు కారం సినిమాలో మీనాక్షి చౌదరి కూడా నటించింది. సినిమాలో ఆమె హీరో మరదలి పాత్రలో కనిపించింది. అయితే సినిమాలో ఆమెకు కేవలం ఒకటి రెండు సీన్స్ అది కూడా అంతగా రిజిస్టర్ అయ్యేవి కాదని చెప్పొచ్చు. మహేష్ సినిమాలో మీనాక్షి చౌదరి అనగానే అమ్మడితో కొన్ని సీన్స్ వీలైతే ఒక పాట ఇలా ఆశిస్తారు ఆడియన్స్. కానీ ఇవేవి లేకుండా ఒక హీరోయిన్ ని సైడ్ రోల్ చేసి పడేశాడు త్రివిక్రం శ్రీనివాస్. ఇది కేవలం మీనాక్షి విషయంలో మాత్రమే జరిగింది కాదు. అరవింద సమేత సినిమాలో ఈషా రెబ్బ, అల వైకుంఠపురములో సినిమాలో నివేదా పేతురాజ్ ఇలా హీరోయిన్ గా ఒకరు సైడ్ రోల్ గా మరొకరు చేస్తూ వస్తున్నారు. త్రివిక్రం ఛాన్స్ అనగానే ఎగిరి గంతేయడం సినిమాలో తమది సైడ్ రోల్ అని తెలిసి ఏదో ఒకటిలే చేసేద్దామని అనుకోవడం కామన్ అయ్యింది. ఇలా త్రివిక్రం సినిమాలో సైడ్ రోల్స్ చేసినా సరే వారి కెరీర్ కు ఏమాత్రం యూస్ ఉండదన్న విషయాన్ని ఆ హీరోయిన్స్ గ్రహించాలి. ఈషా, నివేదా ఇప్పుడు మీనాక్షి ఇలాంటి రోల్స్‌లో కనిపించి ఫ్యాన్స్ ని డిజప్పాయింట్ చేయడమే తప్ప వారు సాధించింది ఏమి లేదు. గురూజీ కూడా ఇలాంటి చిన్న చిన్న పాత్రలకు హీరోయిన్స్ ని తీసుకోవడం మానేస్తే బెటర్ అని ఆడియన్స్ అభిప్రాయపడుతున్నారు. మహేష్ గుంటూరు కారం సినిమాలో శ్రీలీల మెయిన్ హీరోయిన్ కాగా ఆమె పాత్ర కూడా ఆశించిన స్థాయిలో చూపించలేదని ఆడియన్స్ రెస్పాండ్ అవుతున్నారు. ఇక మీనాక్షి గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత బెటర్ అని చెప్పుకుంటున్నారు.



# ఆమెకి తెలియకుండానే పెళ్లి...!

తెలుగు అమ్మాయి అయినా కూడా తమిళ సినీ ఇండస్ట్రీలో ఎక్కువ సినిమాలు చేయడం ద్వారా అక్కడ స్టార్ హీరోయిన్ గా గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ అంజలి. తెలుగు అమ్మాయి అయినా కూడా తమిళ సినీ ఇండస్ట్రీలో ఎక్కువ సినిమాలు చేయడం ద్వారా అక్కడ స్టార్ హీరోయిన్ గా గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ అంజలి. ఒక వైపు తమిళంలో వరుసగా సినిమాలు చేస్తూనే మరో వైపు తెలుగు లో కూడా సినిమాలు చేస్తూ వస్తోంది. తాజాగా ఈ అమ్మడు గీతాంజలి మళ్లీ వచ్చింది అనే తెలుగు సినిమాకు కమిట్ అయ్యింది. ఆ సినిమా గీతాంజలి సినిమాకు రీమేక్ అనే విషయం తెల్సిందే. చాలా కాలం తర్వాత తెలుగు లో అంజలి నటిస్తున్న సినిమా అవ్వడం తో అంచనాలు భారీగా ఉన్నాయి.ఇక అంజలి ప్రేమ, పెళ్లి గురించి చాలా ఏళ్లుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఆ మధ్య ఈమె హీరో జై తో ప్రేమలో ఉందని ప్రచారం జరిగింది. ఆ ప్రచారం నిజమే అన్నట్టు కొన్ని ఫోటోలు, సాక్ష్యాలు వచ్చాయి. కానీ కొన్నాళ్ల తర్వాత జై నుంచి అంజలి విడిపోయిందనే పుకార్లు షికార్లు చేశాయి. అంజలి తాజాగా వ్యాపార వేత్త ను పెళ్లి చేసుకుని అమెరికాలో సెటిల్ అయ్యిందనే వార్తలు వస్తున్నాయి. ఆ వార్తలపై గత కొన్నాళ్లుగా అంజలి ఫ్యాన్స్ క్లారిటీ కోసం వెయిట్ చేస్తున్నారు. ఎట్టకేలకు అంజలి నుంచి స్పష్టత వచ్చింది. ఆమె అవన్నీ పుకార్లే అని తేల్చి పారేసింది. తన కెరీర్ ఆరంభం నుంచి ఇలాంటి పుకార్లు వస్తూనే ఉన్నాయి. చాలా సార్లు నాకు తెలియకుండానే నా పెళ్లి చేశారు. నా పెళ్లి గురించి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. నా పెళ్లి గురించి నేను స్వయంగా చెప్పే వరకు మీడియాలో వచ్చే వార్తలను నమ్మవద్దంటూ ఆమె విజ్ఞప్తి చేసింది.

# అంత త్వరగా పూర్తిచేస్తారా?



హిట్టు వర్మ... హిట్టు సినిమా తీశావ్.. వర్త్ సినిమా అంటూ యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మను ప్రేక్షకులు మెచ్చుకుంటున్నారు. హిట్టు వర్మ... హిట్టు సినిమా తీశావ్.. వర్త్ సినిమా అంటూ యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మను ప్రేక్షకులు మెచ్చుకుంటున్నారు. తేజ సజ్జ హీరోగా ఆయన దర్శకత్వం వహించిన హనుమాన్ సినిమాకు ఇటు విమర్శకులు, అటు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు దక్కుతున్నాయి. పెయిడ్ ప్రీమియర్ షోస్ నుంచే సూపర్ డూపర్ హిట్ టాక్ సంపాదించిందీ మూవీ. హనుమాన్ సినిమా ప్రారంభంలో ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్- అని టైటిల్ కార్డు వేశారు మేకర్స్. సినిమా విడుదలకు ముందు కూడా ఆ విషయం చెప్పారు. ఈ యూనివర్స్/ఫ్రాంచైజీలో చాలా మంది సూపర్ హీరోలు ఉంటారని, వరుస సినిమాలు తీస్తానని చెప్పారు. ఇక హనుమాన్ మూవీ ఎండింగ్ లో సీక్వెల్ అనౌన్స్ చేశారు. హనుమాన్ సీక్వెల్ కు జై హనుమాన్ గా టైటిల్ ఫిక్స్ చేసి.. 2025లో సినిమాను విడుదల చేస్తామని కూడా చెప్పేశారు. హనుమాన్ లో ఓ సామాన్య యువకుడు సూపర్ హీరో ఎలా అయ్యాడు? అనేది కథ. జై హనుమాన్ సినిమాలో హనుమంతుడు వచ్చి ఏం చేశారనేది కథ అని ఎండింగ్ చూస్తే అర్థం అవుతోంది. వచ్చే ఏడాది సీక్వెల్ రిలీజ్ అని ప్రకటించిన నేపథ్యంలో ఇప్పుడు నెట్టింట కొత్త చర్చ మొదలైంది. ఇప్పటికే ఈ సీక్వెల్ షూటింగ్ సగానికిపైగా మేకర్స్ పూర్తి చేశారామోనని నెటిజన్లు అనుమానిస్తున్నారు. మరోవైపు, హనుమాన్ సీక్వెల్ షూటింగ్ త్వరగానే పూర్తి చేస్తారని వార్తలు వస్తున్నాయి. సెకెండ్ పార్ట్ లో హనుమంతుడి పాత్రకు ప్రశాంత్ వర్మ.. కాస్త ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఫైనల్ గా 'రాజా సాబ్' సీక్వెల్ బడ్జెట్ విషయంలో మేకర్స్ అస్సలు రాజీ పడరట. హనుమాన్ వసూళ్ల బట్టి ఖర్చును నిర్ణయించుకుంటారట. అయితే తక్కువ బడ్జెట్ తోనే హనుమాన్ ను అద్భుతంగా తెరకెక్కించిన ప్రశాంత్ వర్మ.. భారీ బడ్జెట్ తో తెరకెక్కిస్తే వేరే లెవెలే అని చెప్పొచ్చు. సూపర్ హీరో యూనివర్స్ లో భాగంగా 12 సినిమాలను తెరకెక్కించనున్నట్లు ప్రశాంత్ ఇదివరకే ప్రకటించారు. హనుమాన్ మూవీలో అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటించింది. కోలీవుడ్ నటుడు వినయ్ రాయ్ విలన్‌గా నటించారు. సూపర్ హీరో కావడం కోసం ఏం చేయడానికైనా తెగించే విలన్‌గా వినయ్ రాయ్ యాక్టింగ్ అభిమానులతో ఆకట్టుకుంటోంది. ఈ మూవీలో తేజా సజ్జా సోదరిగా వరలక్ష్మి శరత్‌కుమార్ కీలక పాత్ర పోషించింది.



# కలర్‌ఫుల్ బ్రో బ్యూటీ కవ్వింపు

సోషల్ మీడియా ద్వారా పాపులారిటీని దక్కించుకుని మోడలింగ్‌లో అడుగు పెట్టి తక్కువ సమయంలోనే సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. సోషల్ మీడియా ద్వారా పాపులా రిటీని దక్కించుకుని మోడలింగ్ లో అడుగు పెట్టి తక్కువ సమయంలోనే సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. 2021 లో తెలుగు లో రొమాంటిక్ అనే సినిమా తో ఈ అమ్మడు ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమా నిరాశ పరిచిన కూడా ఈ అమ్మడికి ఆఫర్లు దక్కాయి. తెలుగు లో ఈ అమ్మడు తన అందాల ఆరబోత కారణంగా రొమాంటిక్ నిరాశ పరిచిన కూడా వెంటనే లక్ష్య సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడింది. ఆ తర్వాత మెగా హీరో వైష్ణవ్ తేజ్ తో కలిసి రంగరంగ వైభవంగా సినిమాలో నటించిన విషయం తెల్సిందే. మొదటి మూడు సినిమాలు నిరాశ పరిచినా కూడా పవన్ కళ్యాణ్ బ్రో సినిమాలో నటించే ఛాన్స్ ను దక్కించుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో సినిమాలు ఏమీ లేవు. కానీ ఒకటి రెండు చర్చల దశలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే రెగ్యులర్ గా సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. తాజాగా ఈ కలర్ ఫుల్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిం చింది. సాధారణంగా స్కిన్ షో ఫోటోలతో వైరల్ అయ్యే ఈ అమ్మడు ఈసారి ఇలా పెద్దగా స్కిన్ షో చేయకుండానే అందాల ఫోటోలను షేర్ చేసి కవ్విం చింది. ఇలాగే అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా కచ్చితంగా మళ్లీ ఈ అమ్మడు సినిమా ఇండస్ట్రీలో బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. కేవలం తెలుగు లో మాత్రమే కాకుండా ఇతర భాషల్లో కూడా ఈ అమ్మడు ప్రయత్నాలు చేస్తే బాగుంటుందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# దేశభక్తిని చాటి చెప్పే ట్రైలర్ ఎలా ఉందంటే

తాజాగా ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు మేకర్స్. సైంధవ్ డైరెక్టర్ శైలేష్ కొలను ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్ ను రిలీజ్ చేశారు. దేశభక్తి సినిమాలకు ఆడియన్స్ లో ఎప్పుడూ ఆసక్తి ఉంటుంది. తాజాగా అలాంటి కథతో ర్యాపిడ్ యాక్షన్ మిషన్- సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంతో మిహిరామ్ వైనతేయ దర్శకుడిగా పరిచయం కానున్నారు. సూర్య అయ్యల సోమయాజుల హీరోగా, ధన్యా బాలకృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ అయిన సాంగ్స్, పోస్టర్స్ ఆడియన్స్ ను ఆకట్టుకున్నాయి. రాహుల్ సిప్లిగంజ్ పాడిన దేశ భక్తి గీతంతో పాటు మనతో కాదురా బై సాంగ్ అందరినీ అట్రాక్ట్ చేశాయి. తాజాగా ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు మేకర్స్. సైంధవ్ డైరెక్టర్ శైలేష్ కొలను ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. 'లైఫ్ ఈజ్ ఏ వార్.. నువ్వు ఒంటరిగా ఉన్నా.. చుట్టూ మనుషులు ఉన్నా లేకపోయినా.. నీ పోరాటం నువ్వే చేయాలి.. ఆ పోరాటంలో నా రామ్ గెలుస్తాడని నాకు నమ్మకం ఉంది.. గెలుస్తావ్ కదా?' అంటూ తండ్రి చెప్పే మాటలతో ట్రైలర్ ప్రారంభమైంది. 'ఈ 60 ఏళ్ల స్వాతంత్ర్యం ప్రజలది కాదు.. అధికారులది కాదు.. రాజకీయ నాయకులది మాత్రమే.. మీరు అప్పుడూ బానిసలే.. ఇప్పుడూ బానిసలే.. ఎప్పుడూ బానిసలే' అంటూ శుభలేఖ సుధాకర్ చెప్పిన డైలాగ్ ఈ సినిమా నేపథ్యం ఏమిటనేది క్లారిటీ ఇస్తోంది. 'తాత-తండ్రి, కొడుకు-కోడలు, మనవడు-మనవరాలు ఆల్రెడీ తట్టాబుట్టా సర్దేసుకున్నారు. వీలైతే రామరాజ్యం, లేకుంటే ప్రజల రాజ్యం, మధ్యలో కుటుంబాలు వారసత్వాలు మంటలో కలపాలి భాయ్' అంటూ సూర్య పవర్ ఫుల్ డైలాగ్ తో అదరగొట్టేశారు. 'నీ తల్లి మీద గన్ పెట్టినందుకు ఇంత అల్లాడిపోతున్నావే.. దేశంలో ఎక్కడి పడితే అక్కడ బాంబులు పెట్టాం' అంటూ విలన్ చెప్పిన డైలాగ్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. సాయి కుమార్ డైలాగ్ డెలివరీ ఎప్పటిలానే వేరెలెవెల్. ఈ సినిమాలో దేశ భక్తిని చాటే ఎన్నో డైలాగ్స్ చాలా ఉన్నాయని ట్రైలర్ చూస్తేనే అర్థమవుతోంది. కళ్లల్లో త్రివర్ణ పతాకాన్ని చూపించే గన్ షాట్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ట్రైలర్‌లోని సన్నివేశాలు చూస్తే ఈ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. మొత్తంగా సినిమాపై హైప్ క్రియేట్ చేయడంలో ట్రైలర్ వందశాతం సక్సెస్ అయ్యిందనే చెప్పాలి. హీరో సూర్య అయ్యల సోమయాజుల తొలి సినిమాలోనే తన నటనతో అదరగొట్టారు. ఫైట్ సీన్లలో దుమ్ముదులిపేశారు. డైరెక్టర్ ఇచ్చిన ఎలివేషన్లతో ట్రైలర్ లో ఓ రేంజ్ లో కనిపిస్తున్నారు. రొమాంటిక్ సీన్లలో కూడా బాగానే యాక్ట్ చేశారు. అటు హీరోయిన్ కనిపించిన టైమ్ కాసేపే అయినా.. క్యూట్ లుక్స్ తో ఆకట్టుకుంది. ముఖ్యంగా డైరెక్టర్ మిహిరామ్ వైనతేయ మేకింగ్ విధానం బాగుంది. న్యూ డైరెక్టర్ అయినప్పటికీ సరికొత్త తరహాలో కథను ఎలివేట్ చేసినట్లు అనిపిస్తుంది. విజువల్స్, నటీనటుల ఎంపిక, క్యారెక్టర్స్ డిజైన్ చేసిన విధానం అతని ప్రతిభను హైలెట్ చేస్తున్నాయి. ఇక సినిమాపై అంచనాలు పెంచేలా ట్రైలర్ రెడీ చేశారు. భాను చందర్, సాయి కుమార్, రోహిత్, శుభలేఖ సుధాకర్, రవివర్మ, మీనా వాసు, అమిత్ కుమార్ తివారీ, భాషా తదితరులు ఈ చిత్రంలో ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్రిత్ అయ్యంగార్ సంగీతం అందిస్తుండగా, ధరణ్ సుక్రే సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు. దీపికా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ఓ ఎస్ఎం విజన్‌తో కలిసి దీపికాంజలి వడ్లమాని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ సినిమా.. థియేట్రికల్ రిలీజ్ కు సిద్ధమవుతోంది. రిపబ్లిక్ డే కానుకగా సినిమాను రిలీజ్ చేయనున్నారు. త్వరలో విడుదల తేదీని ప్రకటించనున్నారు మేకర్స్.

# దేవర విషెష్‌కి ఫైటర్ సూపర్ రిప్లై




దేవర గ్లిమ్స్ చాలా బాగుంది. గుడ్ లక్.. సీయూ సూన్ అంటూ త్వరలోనే వార్ 2 సినిమా షూటింగ్ లో కలుద్దాం అన్నట్లుగా సూపర్ రిప్లై ఇచ్చాడు. బాలీవుడ్ సూపర్ స్టార్ హృతిక్ రోషన్ పుట్టిన రోజు సందర్భంగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఎక్స్ ద్వారా బర్త్ డే విషెష్ చెప్పిన విషయం తెల్సిందే. ఎన్టీఆర్ వంటి స్టార్ శుభాకాంక్షలు చెబితే హృతిక్ రోషన్ స్పందించక పోవడం పై నందమూరి అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒందు రోజుల ఆలస్యంగా హృతిక్ నుంచి రెస్పాన్స్ వచ్చింది. ఎన్టీఆర్ బర్త్ డే శుభాకాంక్షలకు హృతిక్ స్పందిస్తూ... థాంక్యూ సో మచ్ తారక్. దేవర గ్లిమ్స్ చాలా బాగుంది. గుడ్ లక్.. సీయూ సూన్ అంటూ త్వరలోనే వార్ 2 సినిమా షూటింగ్ లో కలుద్దాం అన్నట్లుగా సూపర్ రిప్లై ఇచ్చాడు. వీరిద్దరి కాంబోలో వార్ 2 రాబోతున్న విషయం తెల్సిందే. అందుకే వీరిద్దరు ఈ మధ్య కాలంలో రెగ్యులర్ గా సోషల్ మీడియా ద్వారా ఒకరిని ఒకరు పలకరించుకుంటున్నట్లుగా శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నారు. ఈ ఏడాది సమ్మర్ నుంచి వార్ 2 సినిమా షూటింగ్ కోసం వీరు కలువబోతున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ దేవర సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఏప్రిల్ లో దేవర సినిమా విడుదల అవ్వబోతుంది. ఇక ఫైటర్ సినిమా తో హృతిక్ రోషన్ పాన్ ఇండియా రేంజ్ లో భారీ ఎత్తున వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. వీరిద్దరూ ప్రస్తుత సినిమాలు విడుదల అవ్వడమే ఆలస్యం వార్ 2 మొదలయ్యే అవకాశాలు ఉన్నాయి.

# చర్చలోకి ఆదిపురుష్



ప్రశాంత్ వర్మ తీసిన హనుమాన్ సినిమా హిట్ అవ్వడం ఏమో గానీ.. ఆదిపురుష్ తీసినందుకు ఓం రౌత్‌ను ఆడేసుకుంటున్నారు. ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చినట్టుగా మారింది వ్యవహారం. ప్రస్తుతం ఓం రౌత్ మీద ట్రోలింగ్, మీమ్స్ వస్తున్నాయి. మళ్లీ ఆదిపురుష్ చర్చల్లోకి వస్తోంది. హనుమాన్ సినిమాకు బ్లాక్ బస్టర్ రిపోర్టులు వచ్చాయి. అదలా ఉంచితే హనుమాన్ సినిమాను చూసి అంతా ఆశ్చర్యపోతోన్నారు. హనుమాన్ సినిమాకు పెట్టింది ఇరవై నుంచి ఇరవై ఐదు కోట్లు. కానీ రాబట్టుకున్న అవుట్ పుట్ మాత్రం వంద కోట్లకు పైగా ఉంది. ఇంత తక్కువ బడ్జెట్ అంత క్వాలిటీని ఎలా రాబట్టుకున్నాడో ప్రశాంత్ వర్మ నుంచి అంతా నేర్చుకోవాలని అంటున్నారు. ఇది టాలీవుడ్, బాలీవుడ్ మేకర్లు తెలుసుకోవాల్సిన విషయం అని, ఇదొక గైడెన్స్‌లా నిలిచిపోతుందని, అంతా ప్రశాంత్ వర్మ వద్ద నేర్చుకోవాల్సిన విషయమని నెటిజన్లు అంటున్నారు. ఇదిలా ఉంచితే వందల కోట్లు తీసుకుని అమీర్ పేట్ రేంజ్ గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్‌ను కూడా రాబట్టుకోలేని ఓం రౌత్‌ను ఆడేసుకుంటున్నారు జనాలు. హనుమాన్ హిట్ అవ్వడం ఏంటో గానీ ఆదిపురుష్, ఓం రౌత్‌ను ఆడేసుకుంటున్నారు నెటిజన్లు. సినిమా అంటే ఇలా తీయాలా అంటూ మండి పడుతున్నారు. ఇక ఓం రౌత్ వచ్చి ప్రశాంత్ వర్మ వద్ద కాస్త టిప్స్ తీసుకోవాలి.. ఇక ముందైనా తప్పులు చేయకుండా ఉంటాడు అని ఓం రౌత్ మీద ట్రోల్స్, మీమ్స్ వస్తున్నారు. ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చినట్టుగా.. హనుమాన్ హిట్టవ్వడం ఏంటో గానీ ఓం రౌత్‌ను మళ్లీ ట్రోల్స్ చేస్తున్నారు. ఆదిపురుష్‌ను ఎంత నాసిరకంగా తీశాడో మళ్లీ గుర్తు చేస్తున్నారు.

# ఫిట్‌నెస్ సీక్రెట్...!



క్రిస్ గెతిన్ మాట్లాడుతూ... ప్రస్తుతం హృతిక్ రోషన్ ఫైటర్ సినిమా కోసం చాలా శ్రద్ధతో డైట్ ను ఫాలో అవుతున్నాడు. బాలీవుడ్ సూపర్ స్టార్ హృతిక్ రోషన్ తాజాగా అయిదు పదుల వయసులో అడుగు పెట్టాడు. సాధారణంగా అయిదు పదుల వయసుకు చేరుకున్నారు అంటే ఫిజిక్ పరంగా చాలా వీక్ అవుతారు. కానీ హృతిక్ రోషన్ ఈ వయసులో కూడా పాతికేళ్ల కుర్రాడి మాదిరిగా తన ఫిజిక్ ను మెయింటెన్ చేస్తూ ఉంటారు. అద్భుతమైన ఆయన ఫిట్‌నెస్ సీక్రెట్ ను తాజాగా ఆయన జిమ్ ట్రైనర్ చెప్పుకొచ్చాడు. హృతిక్ వద్ద దాదాపు దశాబ్ద కాలంగా ఫిట్‌నెస్ ట్రైనర్ గా చేస్తున్న క్రిస్ గెతిన్ తాజాగా ఒక జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. హృతిక్ ఫిట్‌నెస్ సీక్రెట్ ను రివీల్ చేశాడు. క్రిస్ గెతిన్ మాట్లాడుతూ... ప్రస్తుతం హృతిక్ రోషన్ ఫైటర్ సినిమా కోసం చాలా శ్రద్ధతో డైట్ ను ఫాలో అవుతున్నాడు. తెల్లవారుజామున 5 గంటలకు నిద్ర లేచి, రాత్రి 9 గంటల వరకు పడుకుంటూ కేవలం గంట మాత్రమే వర్కౌట్ చేస్తూ, మితంగా తింటూ డైట్ ను ఫాలో అవుతున్నాడు. ఏకాగ్రత మరియు పట్టుదల విషయంలో హృతిక్ రోషన్ ను మించిన వారు లేరు అనిపిస్తుంది. అలాంటి వారితో కలిసి వర్క్ చేయడం నాకు ఎంతో ఇష్టం. అందుకే ఇన్నాళ్లుగా ఆయన తో కలిసి వర్క్ చేస్తున్నాను. ఏది చేస్తే బాగుంటుంది, ఏది చేయకుంటే బాగుంటుంది అనేది ఆయనకు బాగా తెలుసు. దాన్నే ఎక్కువగా ఆయన ఫాలో అవుతారు. వర్కౌట్ గంట కంటే ఎక్కువ అవసరం లేదు.

గరుడ వార్త


# బ్యాంక్ హిడెన్ చార్జీలకు కళ్లెం.. ఆర్బీఐ కీలక ఉత్తర్వులు



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినియోగదారులకు గుడ్ న్యూస్ చెప్పింది. వివిధ రుణాలు తీసుకున్న సమయంలో హిడెన్ చార్జీలు బ్యాంకులు వసూలు చేస్తుంటాయి. అంటే ముందు చెప్పకుండా తర్వాత వసూలు చేస్తుంటాయి. అలాంటి వాటికి చెక్ పెడుతూ ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై కీ ఫ్యాక్ట్ స్టేట్మెంట్(కేఎఫ్ఎస్) పేర్కొనకుండా ఎటువంటి అదనపు ఫీజులు వసూలు చేయడానికి వీలు లేదని స్పష్టం చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినియోగదారులకు గుడ్ న్యూస్ చెప్పింది. వివిధ రుణాలు తీసుకున్న సమయంలో హిడెన్ చార్జీలు బ్యాంకులు వసూలు చేస్తుంటాయి. అంటే ముందు చెప్పకుండా తర్వాత వసూలు చేస్తుంటాయి. అలాంటి వాటికి చెక్ పెడుతూ ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై కీ ఫ్యాక్ట్ స్టేట్మెంట్(కేఎఫ్ఎస్) పేర్కొనకుండా ఎటువంటి అదనపు ఫీజులు వసూలు చేయడానికి వీలు లేదని స్పష్టం చేసింది. ఇది 2024, అక్టోబర్ ఒకటో తేదీ నుంచి అమలులోకి వస్తుంది. ఇది రిటైల్ వినియోగదారులకు మేలు చేయనుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్బీఎఫ్సీలు) జారీ చేసే కీ ఫ్యాక్ట్స్ ప్రకటన (కేఎఫ్ఎస్) సహాయంతో రిటైల్ లోన్ రుణగ్రహీతలు తమ లోన్ మొత్తంపై ఎంత మొత్తం తిరిగి చెల్లించాలనే విషయంపై మరింత స్పష్టత ఉంటుంది. బ్యాంకులు, ఇతర నియంత్రిత సంస్థలు అందించే రుణాలపై కీ ఫ్యాక్ట్స్ స్టేట్మెంట్ (కేఎఫ్ఎస్)లో వెల్లడించని అదనపు రుసుములను విధించడాన్ని నిషేధిస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆదేశాలిచ్చింది. ఇప్పటికే ఉన్న కస్టమర్లకు జారీ చేసిన రుణాలతో సహా అక్టోబర్ 1 నుంచి మంజూరు చేసే అన్ని కొత్త రిటైల్, ఎంఎస్ఎంఈ టర్మ్ లోన్ల కోసం ఈ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని నోటిఫికేషన్ జారీ చేసింది. కేఎఫ్ఎస్ లో పేర్కొనబడని ఏవైనా రుసుములు, ఛార్జీలు మొదలైనవి రుణగ్రహీత స్పష్టమైన సమ్మతి లేకుండా, రుణం వ్యవధిలో ఏ దశలోనూ రుణగ్రహీత నుంచి ఆర్ఈలు వసూ చేయకూడదని స్పష్టం చేసింది. ఈ మార్గదర్శకాలను వీలైనంత త్వరగా అమలు చేయడానికి అవసరమైన వ్యవస్థలు, ప్రక్రియలను ఆర్ఈ లు ఏర్పాటు చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ, 2024 అక్టోబర్ 1న లేదా ఆ తర్వాత మంజూరు చేసిన అన్ని కొత్త రిటైల్, ఎంఎస్ఎంఈ టర్మ్ లోన్‌లు, ఇప్పటికే ఉన్న కస్టమర్‌లకు తాజా రుణాలతో సహా, ఎటువంటి మినహాయింపులు లేకుండామార్గదర్శకాలను పాటించాలని నోటిఫికేషన్లో ఆర్బీఐ పేర్కొంది.

# భారత వస్త్ర ఎగుమతులు తిరోగమనం ఎక్స్‌పోర్టర్స్ ఆందోళన....!



**న్యూఢిల్లీ :** ప్రపంచ మార్కెట్‌లో భారత వస్త్ర ఉత్పత్తులు వెలవెల పోతున్నాయి. వరుసగా రెండో ఏడాదిలోనూ టెక్స్‌టైల్ ఎగుమతులకు డిమాండ్ తగ్గింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లోనూ వస్త్ర ఎగుమతులు తిరోగమనాన్ని చవి చూశాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో నెలకొన్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తలు వస్త్ర రంగాన్ని దెబ్బతీస్తున్నాయి. మరోవైపు ప్రపంచ దేశాల ఉత్పత్తులతో పోటీ పడేలా భారత్ ఈ రంగానికి మద్దతును ఇవ్వడం లేదనేది ఆ రంగం పారిశ్రామిక వర్గాల ప్రధాన విమర్శ. గడిచిన 2023-24లో టెక్స్‌టైల్ ఎగుమతులు 34.4 బిలియన్ డాలర్ల (రూ.2.86 లక్షల కోట్లు)కు పరిమితమయ్యాయి. ఇంతక్రితం ఏడాదితో పోల్చితే ఒక్క బిలియన్ డాలర్లు (రూ.83వేల కోట్లు)లేదా 3 శాతం పతనాన్ని చవి చూశాయి. ముఖ్యంగా 2021-22లోని 41 బిలియన్ డాలర్ల (రూ.3.41 లక్షల కోట్లు)ఎగుమతులతో పోల్చితే గతేడాది 16.3 శాతం క్షీణత చోటు చేసుకుందని టైమ్స్ ఆఫ్ ఇండియా ఓ కథనంలో వెల్లడించింది. టెక్స్‌టైల్ రంగంలోకి పత్తినూలు, బట్టలు, తయారు చేసిన వస్తువులు, చేనేత ఉత్పత్తులు వస్తాయి. 2023-24లో పత్తి నూలు ఎగుమతులు మాత్రం 740 మిలియన్ డాలర్లకు పెరిగాయని వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన నిర్యట్ పోర్టల్ డేటా వెల్లడించింది. మొత్తం వస్త్ర ఎగుమతుల్లో ఉత్తర అమెరికాకు 11 బిలియన్ డాలర్లు, ఆ తర్వాత యూరప్‌కు 10 బిలియన్ల, పశ్చిమాసియా, నార్త్ ఆఫ్రికాకుకు కలిపి 4 బిలియన్ల ఎగుమతులు నమోదయ్యాయి. "మొత్తం పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. ముఖ్యంగా ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో నెలకొన్న మాంద్యంతో వినియోగదారుల విశ్వాసం తగ్గింది. ఎర్ర సముద్ర సంక్షోభం కారణంగా సముద్ర సరుకు రవాణా దాదాపు 100 శాతం పెరిగింది. ఎయిర్ కార్గో ద్వారా సరుకులను రవాణా చేయాలనే డిమాండ్ కారణంగా విమాన సరుకులు 200 శాతం వరకు పెరిగాయి. కాగా.. గడిచిన రెండు ఆర్థిక సంవత్సరాల్లోనూ ఎగుమతుల తగ్గుదల చోటు చేసుకోవడాన్ని సరిదిద్దుకోవాల్సి ఉంది." అని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఇఒ) వైస్ ప్రెసిడెంట్ ఇస్రార్ అహ్మద్ అన్నారు. మొత్తం వస్త్ర ఎగుమతుల్లో 42 శాతం వాటా కలిగిన రెడీమేడ్ వస్త్రాల విభాగంలో 10 శాతం పతనం చోటు చేసుకుంది. వస్త్ర ఎగుమతుల్లో కీలక వాటా కలిగిన తిరుపూర్ పరిశ్రమలు కరోనా నాటి కంటే గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని తిరుపూర్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ రాజా ఎం షన్ముగం అన్నారు.

# టాప్ ఆటోమేటిక్ కార్లు ఇవే.....!



కారు కొనాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. కానీ ఎలాంటి మోడల్ కొనుగోలు చేయాలి? అందులో ఏముండాలి? అనే విషయంలో వినియోగదారులకు భిన్నమైన అభిప్రాయాలు ఉంటాయి.కొందరు కారులో డిజైన్ చూస్తారు..మరికొందరు మైలేజ్ చూస్తారు.. ఇంకొందరు ఆటోమేటిక్ ఫీచర్స్ కలిగిన కార్లు కావాలని కోరుకుంటారు. ఇటీవల ఆటోమేటిక్ కార్ల వినియోగం బాగా పెరిగిపోతుంది. దీంతో కొన్ని కంపెనీలు ప్రత్యేకంగా ఈ మోడళ్లను మార్కెట్లోకి తీసుకొచ్చాయి. అయితే ఏఎంటీ కార్ల ధరలు ఎక్కువగా ఉంటాయన్న అభిప్రాయం ఉండేది. కానీ ఇవి కూడా లో బడ్జెట్ లో వచ్చాయి. మరి ఆ కార్లు ఏవో తెలుసుకుందామా..ప్రముఖ కార్ల కంపెనీ హ్యుందాయ్ ఎన్నో ఆకర్షించే మోడళ్లను మార్కెట్లోకి తీసుకొచ్చింది. వినియోగదారుల కోరిక మేరకు ఆటోమేటిక్ కార్లను అందుబాటులోకి తెచ్చింది. ఈ కంపెనీ నుంచి రిలీజ్ అయినా ఎక్సెటర్ బెస్ట్ ఏఎంటీగా నిలిచింది. ఇందులో ఆటోమేటిక్ ఫీచర్లు అలరిస్తాయి. ఇందులో విశేషమేంటంటే వాయిస్ ద్వారా ఎలక్ట్రిక్ సన్ రూఫ్ తెరుచుకుంటుంది. దీనిని రూ.6.13 లక్షల ప్రారంభ ధరతో విక్రయిస్తున్నారు. టాప్ ఎండ్ లో రూ.10.28 లక్షలు ఉంది. రెనాల్ట్ కార్లు ప్రత్యేక ఫీచర్లను కలిగి ఉన్నాయి. వీటిలో కిగర్ డిజైన్ ఆకట్టుకుంటుంది. ఇందులో మల్టీ సైన్స్ డ్రైవ్ మోడ్ ఫీచర్ ఉంది. ఈ ఫీచర్ ఎక్కువగా ఆదరణ పొందుతుంది. దీనిని రూ. 6 లక్షల నుంచి రూ.11.23 లక్షల వరకు విక్రయిస్తున్నారు. నిస్సాన్ మాగ్నెట్ ఆటోమేటిక్ కార్ల జాబితాలో ఉంది. ఇందులో వైర్ లెస్ చార్జర్, ఎయిర్ ఫ్యూరీఫైయర్ ఉన్నాయి. వీటితో పాటు హై ఎండ్ స్పీకర్లు అలరిస్తాయి. దీనిని రూ.5.99 లక్షల ప్రారంభ ధరతో విక్రయిస్తున్నారు. మారుతి కార్ల గురించి తెలియని వారుండరు. ఈ కంపెనీ నుంచి రిలీజ్ అయిన ఫ్రంట్ లో స్మార్ట్ వాచ్ కనెక్టివిటీ ఫీచర్ అద్భుతంగా పనిచేస్తుంది.


ఈ స్మార్ట్ వాచ్ తో కారు గురించి సమాచారం తెలుసుకోవచ్చు. ఈ మోడల్ ను రూ.7.52 లక్షల ప్రారంభ ధరతో విక్రయిస్తున్నారు. టాటా కంపెనీకి చెందిన పంచ్ కూడా ఆటోమేటిక్ కారుగా నిలిచింది. ఇందులో డైమంట్ కట్ అల్లాయ్ వీల్స్, డీ కట్ స్టీరింగ్ అలరిస్తుంది. దీనిని రూ.6.12 లక్షల తో విక్రయిస్తున్నారు.

# బ్యాంకులోని సొమ్ముకు బీమా ఉందని తెలుసా..?




ప్రస్తుత రోజుల్లో దాదాపు ప్రతి ఒక్కరూ బ్యాంకులో ఖాతా కలిగి ఉన్నారు. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ప్రారంభించిన తర్వాత దేశంలో మిలియన్ల కొద్దీ బ్యాంకు ఖాతాలు తెరిచారు. దీంతో బ్యాంకుల్లో కూడా నిధుల ప్రవాహం పెరిగింది. అయితే మనం కష్టపడి సంపాదించిన సొమ్మును బ్యాంకులో జమ చేస్తూ ఉంటాం. అయితే మనం సొమ్ము దాచుకున్న బ్యాంకు దివాళా తీస్తే మన పరిస్థితి ఏంటి? అని చాలా మందికి అనుమానం వస్తుంది. ఈ నేపథ్యం ఖాతాదారుల నిధులను భద్రపరచడానికి బ్యాంకులు కొన్ని విధానాలను కలిగి ఉంటాయి. సాధారణంగా బ్యాంకులు రూ.5 లక్షల బీమాను అందజేస్తాయి. ఈ విషయం చాలా మందికి తెలియదు. ఈ నేపథ్యంలో బ్యాంకు ఖాతా ఇన్సూరెన్స్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. గతంలో బ్యాంకు ఖాతా ఇన్సూరెన్స్ విలువ రూ.లక్ష ఉండేది. ఈ కవర్ డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) కింద అందిస్తున్నారు. డీఐసీజీసీ అనేది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క పూర్తి యాజమాన్యంలోని విభాగం. ఒకే బ్యాంకులోని వివిధ శాఖల్లో ఖాతాలు ఉంటే వారి డబ్బు ఏమవుతుందనే ప్రశ్నలు ఇటీవలి కాలంలో చాలా మంది అడుగుతున్నారు.ఈ పథకం విదేశీ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు మరియు సహకార బ్యాంకులతో సహా భారతదేశంలోని అన్ని వాణిజ్య బ్యాంకులను కవర్ చేస్తుంది, ఈ బ్యాంకుల్లోని ఖాతాలకు రూ. 5 లక్షల వరకు బీమా కవరేజీని అందిస్తోంది. అయితే సహకార సంఘాలు ఈ పథకంలో చేర్చబడలేదు. మనకు ఎన్ని బ్యాంకుల్లో ఖాతాలున్నా గరిష్టంగా ఒక్కో బ్యాంకుకు ఒక వ్యక్తికి సంబంధించిన రూ.5 లక్షలు మాత్రమే బీమా అనుమతి ఉంటుంది. బీమా చెల్లింపులో ఇందులో అసలు మరియు వడ్డీ రెండూ ఉంటాయి. ఒక వ్యక్తి ఒకే బ్యాంకుకు వివిధ శాఖలలో ఖాతాలను కలిగి ఉన్నప్పుడు, ఈ ఖాతాలు ఏకీకృత సంస్థగా పరిగణిస్తారు. మీరు ఫిక్స్డ్ డిపాజిట్లలో డబ్బును డిపాజిట్ చేసి, అలాగే సేవింగ్స్ ఖాతాలో, రికరింగ్ ఖాతాలో లేదా బ్యాంక్‌లోని ఏదైనా ఇతర రకమైన ఖాతాలో నిధులను కలిగి ఉంటే, ఈ ఖాతాలన్నింటిలో మొత్తం మొత్తం పరిగణించబడుతుంది.

# టెక్ దిగ్గజం లాంచ్ చేసిన కొత్త స్కూటర్...!




దేశంలోని ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ పరిధి శరవేగంగా విస్తరిస్తోంది. రోజుకొక కొత్త స్కూటర్ మార్కెట్లో విడుదల అవుతోంది. ప్రత్యేక ఫీచర్లు, స్టైలిష్ లుక్ తో వేటికవే కొనుగోలు దారులను ఆకట్టుకుంటున్నాయి. వీటి ధర కూడా అందుబాటులో ఉండడంతో సామాన్యులు సైతం ఆసక్తి చూపుతున్నారు. దాదాపు 80 కిలోమీటర్ల మైలేజీ ఇచ్చే ఈ స్కూటర్ల అమ్మకాలు, దానికంటే ఎక్కువ వేగంతో పరిగెడుతున్నాయి. పెట్రోలు ధరలు పెరిగిపోవడం, పర్యావరణ రక్షణ తదితర ప్రధాన కారణాలతో వీటి వినియోగం ఇటీవల బాగా పెరిగింది. కేంద్ర ప్రభుత్వం కూడా రాయితీలు ఇచ్చి కొనుగోలు దారులకు ప్రోత్సహిస్తుంది. ఈ క్రమంలో అనేక కొత్త కంపెనీలు ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ రంగంలో అడుగుపెడుతున్నాయి. ఇప్పటికే షావోవి వంటి సెల్ ఫోన్ కంపెనీలు ఈ రంగంలో అడుగుపెట్టాయి. ఇప్పుడు ప్రముఖ టెక్ దిగ్గజం ఏసర్ కంపెనీ తన కొత్త బ్రాండ్ ఎలక్ట్రిక్ స్కూటర్ ఆవిష్కరించింది. ఏసర్ మూవీ 125 4జీ(%ూఎవతీ వీబజఉ 125 4+%) పేరుతో విడుదల చేసిన ఈ స్కూటర్ లో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. దీని ధర రూ.99,999. అలాగే ఒక్కసారి చార్జింగ్ చేస్తే దాదాపు 80 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది. దీర్ఘకాలం పనిచేసే బ్యాటరీ దీని ప్రత్యేకత. తద్వారా బండి నిర్వహణ చాలా సులభంగా ఉంటుంది. ఏసర్ కంపెనీ, ఈబైక్ గో మధ్య కొత్త ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ దేశ మార్కెట్ లోకి విడుదలైంది.

# ఫైనాన్సియల్ స్టాక్స్ దన్నుతో వరుస నష్టాలకు తెర..

## 599 పాయింట్ల లబ్ధి పొందిన సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్లలో నాలుగు రోజుల నష్టాలకు బ్రేక్ పడింది. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలతో నాలుగు రోజులుగా దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ముగుస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఇజ్రాయెల్ దాడికి తక్షణం ప్రతీకారం తీర్చుకోబోమని ఇరాన్ ప్రకటించడంతోపాటు విదేశీ ఇన్వెస్టర్ల షార్ట్ కవరింగ్ కొనుగోళ్ల మద్దతు, ఫైనాన్సియల్ స్టాక్స్ దన్నుతో శుక్రవారం దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. ఇరాన్‌లో మూడు పేలుళ్లు సంభవించడంతో బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ శుక్రవారం ప్రారంభంలో 672 పాయింట్లు పతనమైంది. కానీ మధ్యాహ్నం ట్రేడింగ్ ముగిసే సమయానికి 599 పాయింట్ల లబ్ధితో 73,088 పాయింట్ల వద్ద ముగిసింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ ఇంట్రాడే ట్రేడింగ్ లో 21,778 పాయింట్ల కనిష్టానికి పడిపోయి, చివరకు151 పాయింట్లతో 22,147 పాయింట్ల లాభంతో స్థిర పడింది. బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, గ్రాసిం ఇండస్ట్రీస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, బజాజ్ ఫిన్ సర్వ్, భారతీ ఎయిర్ టెల్, విప్రో, టెక్ మహీంద్రా, ఐటీసీ, టాటా స్టీల్ 1-3 శాతం మధ్య లాభ పడ్డాయి. హెచ్ సీఎల్ టెక్నాలజీ, నెస్లే ఇండియా, టీసీఎస్, ఎల్ అండ్ టీ, టాటా మోటార్స్ షేర్లు నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ 0.39 శాతం,



స్మాల్ క్యాప్ 0.04 శాతం నష్టాలతో ముగిశాయి. నిఫ్టీ ఫైనాన్సియల్ సర్వీసెస్, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ ఇండెక్సులు ఒక శాతం చొప్పున లాభ పడితే, నిఫ్టీ రియాల్టీ 0.7 శాతం పతనమైంది. తాజాగా ఇజ్రాయెల్ దాడికి తక్షణం ప్రతీకారం తీర్చుకోబోమని ఇరాన్ ప్రకటించడంతోపాటు విదేశీ ఇన్వెస్టర్ల షార్ట్ కవరింగ్ కొనుగోళ్ల మద్దతు, ఫైనాన్సియల్ స్టాక్స్ దన్నుతో శుక్రవారం దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. ఇరాన్‌లో మూడు పేలుళు సంభవించడంతో బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ శుక్రవారం ప్రారంభంలో 672 పాయింట్లు పతనమైంది.

# 26 శాతం పెరిగిన ఎల్ఐసీ ప్రీమియం వసూళ్లు...!

LIC
भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA

**న్యూఢిల్లీ :** ఈ ఏడాది మార్చిలో ప్రభుత్వ రంగ సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) మొత్తం ప్రీమియం వసూళ్ల రూ.36,300.62 కోట్లుగా నమోదయ్యాయి. 2023 మార్చిలో వసూలైన రూ.28,716.23 కోట్లతో పోలిస్తే ఇది 26.41% ఎక్కువ. ఎల్ఐసీ తర్వాత ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రీమియం వసూళ్ల వృద్ధి 24.76 శాతంగా ఉంది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ 12.58% వృద్ధి నమోదుచేసింది. మరోదిగ్గజ బీమా సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రీమియం వసూళ్లలో 20.05% క్షీణత చవిచూసింది. 2024 మార్చికి ప్రీమియం వసూళ్ల పరంగా ఎల్ఐసీకి 58.87% మార్కెట్ వాటా ఉంది. పన్ను మినహాయింపుల కోసం వినియోగదారులు బీమా పాలసీలు తీసుకోవడంతో, మార్చిలో బీమా సంస్థల ప్రీమియం వసూళ్లలో వృద్ధి నమోదైందని లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ తెలిపింది.

# 12 నియోజకవర్గాల్లోనే కేసీఆర్ యాత్ర



**హైదరాబాద్:** తెలంగాణలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఒకవైపు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. ఇంకోవైపు కూతరు అరెస్ట్.. మరోవైపు పార్టీని వీడుతున్న నేతలు.. ఇలా వరుస పరిణామాలతో బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఈ తరుణంలో లోక్‌సభ ఎన్నికలు వచ్చాయి. ఇప్పటికే క్యాడర్‌లో నిస్తేజం.. నైరాష్యం నెలకొంది. ఈ పరిస్థితిలో లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ గెలుపు, క్యాడర్‌లో ఉత్సాహం, ఉత్తేజం నింపడమే లక్ష్యంగా కేసీఆర్ ఎత్తులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే బస్సు యాత్ర చేయాలని నిర్ణయించారు. ఏప్రిల్ 24 నుంచి తెలంగాణ వ్యాప్తంగా బస్సు యాత్రకు శ్రీకారం చుట్టబోతున్నారు. మే 10వ తేదీ వరకు నిర్వహించే ఈ యాత్రలో 24 రోడ్‌షోలు నిర్వహించబోతున్నారు. ఈమేరకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఇది పూర్తిగా ఎన్నికల ప్రచార యాత్రం. కానీ, దీనిని అధికారికంగా ఆ పార్టీ ప్రకటించుకోలేని పరిస్థితి. ప్రజల సమస్యల పరిష్కార యాత్రగా పరిష్కారం చేసుకుంటోంది. ఇదిలా ఉంటే కేసీఆర్ బస్సు యాత్రలో ఐదు నియోజకవర్గాలను వదిలేశారు. 12 నియోజకవర్గాల్లో మాత్రమే సాగాలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. దీంతో ఆ ఐదు నియోజకవర్గాలను ఎవరి కోసం వదిలేశారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కేసీఆర్ బస్సు యాత్రలో ఆదిలాబాద్, చేవెళ్ల, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, హైదరాబాద్ నియోజకవర్గాలు లేవు. దీంతో ఆ నియోజకవర్గాలను కేసీఆర్ కావాలనే తప్పించారని తెలుస్తోంది. వాటిలో మల్కాజ్‌గిరి, చేవెళ్ల, సికింద్రాబాద్, ఆదిలాబాద్ స్థానాలను బీజేపీకి వదిలేసినట్లు తెలుస్తోంది. ఇక హైదరాబాద్ స్థానాన్ని ఎంఐఎంకు కేటాయించారని ప్రచారం జరుగుతోంది. కూతురు కవితను జైలు నుంచి బయటకు తీసుకు వచ్చేందుకు కేసీఆర్ ఇప్పటికే బీజేపీ నుంచి సుపారీ తీసుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అందులో భాగంగానే లోక్‌సభ ఎన్నికల్లో పలు స్థానాల్లో డమ్మీ అభ్యర్థులను నిలిపారని తెలిపారు. ఇప్పుడు రేవంత వ్యాఖ్యలను నిజం చేసేలా కేసీఆర్ బస్సు యాత్రను 5 నియోజకవర్గాలను మినహాయించారు. ఆదిలాబాద్, చేవెళ్ల, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, హైదరాబాద్ నియోజకవర్గాల్లో బస్సు యాత్ర లేదు. దీంతో బీజేపీ ? బీఆర్ఎస్ ఒక్కటే అన్న కాంగ్రెస్ ఆరోపణలకు బలం చేకూరుతోంది. ఇదిలా ఉంటే.. బస్సు యాత్ర లేని నియోజకవర్గాల్లో బహిరంగ సభలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ నేతలు పేర్కొంటున్నారు. కానీ ఏప్రిల్ 24 నుంచి మే 10వ తేదీ వరకు పూర్తిగా కేసీఆర్ షెడ్యూల్ ఖరారైంది. ఈ నేపథ్యంలో ఐదు నియోజకవర్గాల్లో సభలు లేనట్లే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. హైదరాబాద్‌లో మాత్రం కేటీఆర్, హరీశ్‌రావుతో రోడ్‌షోలు నిర్వహిస్తారని సమాచారం. మిగతా నాలుగు నియోజకవర్గాలను బీజేపీ కోసం వదిలేసినట్లే అని తెలుస్తోంది.

# పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్షాల దారెటు



**హైదరాబాద్:** అసెంబ్లీ ఎన్నికల్లో స్నేహహస్తం చాచారు. కానీ సీట్ల దగ్గర కాస్త తేడా వచ్చేసరికి లెఫ్ట్‌పార్టీల్లో సీపీఐ సహకరిస్తే, సీపీఎం దూరంగా ఉండిపోయింది. నాలుగునెల్లు తిరిగేలోపే పార్లమెంట్ ఎన్నికలొచ్చేశాయి. దీంతో తెలంగాణలో లెఫ్ట్‌పార్టీలతో కాంగ్రెస్ దోస్తీపై ఊహాగానాలే తప్ప క్లారిటీ లేదిప్పటిదాకా. అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షం సీపీఐకి కొత్తగూడెం సీటిచ్చింది కాంగ్రెస్. దీంతో ఆ పార్టీకి అసెంబ్లీలో ప్రాతినిధ్యం దక్కింది. సీట్ల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవటంతో ఒంటరిపోరుకు దిగిన సీపీఎం ఎక్కడా గెలవలేకపోయినా.. కాంగ్రెస్‌తో మాత్రం ఫ్రెండ్లీగానే ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో తమకు బలమున్న ఒక్క సీటైనా ఇవ్వాలని లెఫ్ట్‌పార్టీలు రెండూ కోరుకున్నాయి. ఒక సీటయినా ఇస్తే ఫ్రెండ్‌షిప్ మరింత స్ట్రాంగ్ అవుతుందంటూ కాంగ్రెస్ ముందు నాలుగుసీట్లు ఆప్షన్‌గా పెట్టింది సీపీఐ. సీపీఎం కూడా తమకు బలమున్న చోట ఓ సీటిస్తే చాలనుకుంది. కానీ పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ లెఫ్ట్‌పార్టీలతో సీట్లు షేర్ చేసుకునే పరిస్థితుల్లో లేదు. దీనిపై సీపీఐ వేచిచూసే ధోరణితో ఉండగా, సీపీఎం ఇప్పటికే భువనగిరి నుంచి అభ్యర్థిని ప్రకటించింది. ఆ పార్టీ అభ్యర్థిగా ఎండీ జహంగీర్ నామినేషన్ కూడా వేశారు. దీంతో తెలంగాణలో సీపీఎం మద్దతుకోసం కాంగ్రెస్ నాయకత్వం రంగంలోకి దిగింది. ఆ పార్టీ ప్రతినిధిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సీపీఎం రాష్ట్ర కార్యాలయానికి వచ్చి ఆ పార్టీ ముఖ్యనేతలతో చర్చించారు. కాంగ్రెస్ నాయకత్వం అభిప్రాయాన్ని.. భట్టి సీపీఎం నేతలతో పంచుకున్నారు. తమ అభిప్రాయాలు, ఆక్షేపణలను లెఫ్ట్ నేతలతో ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇండియాకూటమిలో లెఫ్ట్ పార్టీలు భాగస్వామ్యపక్షాలుగా ఉన్నాయి. కేరళలాంటి రాష్ట్రంలో కొన్ని అభిప్రాయభేదాలు తలెత్తినా మిగిలిన చోట్ల కాంగ్రెస్–సీపీఎం మధ్య స్నేహపూర్వక వాతావరణమే ఉంది. సీట్లు ఇవ్వలేకపోయినా నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఉంటుందని సీపీఎం నేతలకు భట్టి హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి మినహా అన్ని స్థానాల్లో కాంగ్రెస్‌కి మద్దతిస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. అయితే కీలకమైన భువనగిరిలో కూడా సీపీఎం పోటీతో నష్టం జరగక్కుండా చూసుకోవాలనుకుంటోంది కాంగ్రెస్. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌నుంచి సానుకూల ప్రకటన కోసం చివరిదాకా వేచిచూసింది సీపీఎం. కానీ కోరుకున్న సీట్ల విషయంలో కాంగ్రెస్ ససేమిరా అనటంతో ఒంటరిగా పోటీకి దిగింది. ఈసారి కూడా కాంగ్రెస్‌నుంచి సానుకూల సంకేతాలేవీ లేకపోవటంతో ఒంటరిపోరుకు సిద్ధమై భువనగిరిలో అభ్యర్థిని ప్రకటించింది. అయితే బీజేపీని ఓడించడమే ప్రధాన లక్ష్యం కాబట్టి మిగిలిన స్థానాల్లో కాంగ్రెస్‌కి మద్దతిచ్చేందుకు ముందుకొచ్చింది సీపీఎం. మాటల్లేవ్ అనకుండా డిప్యూటీసీఎంని చర్చలకు పంపటంతో సీపీఎం మెత్తబడినట్లే కనిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో సహకరిస్తే ఎమ్మెల్సీ లేదా కీలకమైన కార్పొరేషన్ పదవి ఇస్తామని కాంగ్రెస్ ప్రతిపాదించినట్లు చెబుతున్నారు. ఒంటరిపోరుతో నష్టమే తప్ప లాభం ఉండదని కామ్రేడ్లకు కూడా తెలుసు. అందుకే ఎర్రజెండా పార్టీలు కూడా తెగేదాకా లాగాలనుకోవడం లేదు. అయితే కేరళ ప్రచారంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి లెఫ్ట్ ప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని సీపీఎం తప్పుపడుతోంది. కాంగ్రెస్ కూడా కలిసొచ్చే పార్టీలనుంచి ఎలాంటి తల్నొప్పులు వద్దనుకుంటోంది. భట్టి ఎంట్రీతో ఆల్‌ఈజ్ వెల్ అనుకుంటోంది అధికారపార్టీ. అటు సీపీఐ కూడా కాంగ్రెస్‌తో కుదిరిన స్నేహాన్ని చెడగొట్టుకోదని భావిస్తున్నారు. స్నేహపూర్వకపోటీకి లెఫ్ట్‌పార్టీలు సిద్ధమైనా జాతీయస్థాయిలో అగ్రనాయకత్వం మాట్లాడకుంటే తెలంగాణలో కాంగ్రెస్‌కి బేషరతుగా మద్దతు పలికే అవకాశం కనిపిస్తోంది

# జలాశయాల్లో పుష్కలంగా నీరు



**హైదరాబాద్:** హైదరాబాద్ మహానగరానికి వేసవి నీటి కష్టాలు గట్టెక్కించేందుకు జలమండలి శ్రీకారం చుట్టింది. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్, సింగూరు జలాశయాల్లో పుష్కలంగా నీరుందని, హైదరాబాద్ మహా నగర తాగునీటి సరఫరాకు ఎలాంటి ఢోకా లేదని స్పష్టం చేశారు. అవసరమైతే రెండు రిజర్వాయర్ల నుంచి ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా తాగునీరు అందించడానికి జలమండలి సిద్ధంగా ఉందన్నారు. నీటి వినియోగదారులందరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎండీ విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే, నాగార్జున సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 508 అడుగులకు చేరింది. నీటి మట్టం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో.. ఈ ప్రభావం హైదరాబాద్ తాగునీటి మీద పడకుండా. ఉండేందుకు ఏడేళ్ల తర్వాత అత్యవసర పంపింగ్ ప్రారంభించారు. చివరి సారిగా 2017 లో పంపింగ్ చేశారు. సాగర్ జలాశయంలోని ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు నుంచి పుట్టగండి అప్రోచ్ కెనాల్ ద్వారా నీటిని లిఫ్ట్ చేసి, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా నీటిని సేకరిస్తున్నారు. అక్కడ నీటిని శుద్ధి చేసి.. వాటిని హైదరాబాద్ కు తరలిస్తున్నారు. అందుకోసం నాగార్జున సాగర్ జలాశయంలో ఎమర్జెన్సీ పంపింగ్ మొదలుపెట్టింది. 10 పంపులను ఉన్నతాధికారుల సమక్షంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండీ సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. నాగార్జున సాగర్ లో నగర తాగునీటి అవసరాల దృష్ట్యా ఎమర్జెన్సీ పంపింగ్ ప్రారంభించినట్లు ఎండి తెలిపారు. అవసరమైతే, రెండో దశ అత్యవసర పంపింగ్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. నీటిలో తేలియాడే సబ్ మెర్సబుల్ పంపుల ద్వారా నీటి సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మే నెల 15 తేదీ నుంచి ఎల్లంపల్లి జలాశయంలో అత్యవసర పంపింగ్ ప్రారంభిస్తున్నట్లు వివరించారు. ఓఆర్ఆర్ వరకు విస్తరించిన హైదరాబాద్ మహా నగర వాసుల తాగునీటి అవసరాల కోసం జలమండలి సరఫరా చేస్తోంది. నాగార్జున సాగర్ జలాశయం, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్ ? 1, 2, 3 ద్వారా రోజుకి 270 ఎంజీడీల నీటిని తరలిస్తోంది. ఈ లెక్కన నెలకు 1.38 టీఎంసీల నీటిని సరఫరా చేస్తుంది. అయితే ఏప్రిల్ 20వ తేదీ నాటికి నాగార్జున సాగర్ నీటి నిల్వ సామర్థ్యం 127.630 టీఎంసీ, 507.600 అడుగులు ఉంది. గతేడాది ఇదే రోజున 156.670 టీఎంసీలు, 524.000 అడుగుల నీరు ఉంది. ఈ ఏడాది నగరానికి సరఫరా చేసే సామర్థ్యం 2600 ఎంఎల్డీలకు పెంచారు. గతేడాదితో పోలిస్తే.. ఈ సంవత్సరం 175 ఎంఎల్డీల అదనపు నీటిని సరఫరా చేస్తురు. ఈ నీటిని ప్రధానంగా బోర్ వెల్స్ ఎండిపోయిన ప్రాంతాల్లో సరఫరా చేస్తున్నట్లు వాటర్ వర్క్స్ అధికారులు తెలిపారు.

# మతం పేరుతో రాజకీయం చేస్తున్న వారిని తరామికొడితేనే అభివృద్ధి

## – నేను ఎన్నటికీ మల్కాజ్గిరి నియోజకవర్గాన్ని మర్చిపోను

## – సునీతక్కకు ఓటేస్తే మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధిచెందుతుంది

**శామీర్ పేట, (గరుడ వార్త) :** రాజకీయ లబ్ధి కోసం మతం పేరుతో ప్రచారం చేస్తూ ప్రజల్లో చిచ్చు పెడుతున్న వారిని తరిమికొట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని అంతాయిపల్లి లో డిసిసి అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జన జాతర సభకు, ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ... పడిపోతున్న తనను నిలబెట్టింది మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అన్న వాస్తవాన్ని తాను ఏనాడు మరువబోనన్నారు. రాజకీయంగా కిందపడిపోతున్న తనను 2018లో ఎంపీగా గెలిపించి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నిలబెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్లో ఓడిపోతే మల్కాజ్గిరి ప్రజలు గెలిపించారని గుర్తు చేశారు. మల్కాజిగిరి ఎంపీగా చేసిన పోరాటంతోనే పీసీసీ అధ్యక్ష పదవి వచ్చిందని ఆ తర్వాత రాష్ట్ర సీఎం పదవి వచ్చిందని తెలిపారు. బీజేపీతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చీకటి ఒప్పందం చేసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో 5 ఎంపీ స్థానాల్లో బీజేపీని గెలిపిస్తానని మోదీతో కేసీఆర్ ఒప్పందం చేసుకున్నారన్నారు. ఇలాంటి కుమ్మక్కు రాజకీయాలను బొందపెట్టాలని, అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ను, లోక్సభ ఎన్నికల్లో మోదీని గోడకేసి కొట్టాలంటూ పిలుపునిచ్చారు



మీ త్యాగాలు మరువలేనివని చెప్పారు. అదే పట్టుదలతో, అదే కసితో జరగబోయే లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయాలని కోరారు. ప్రతి ఇంటి గడపను తొక్కలని, ప్రతి ఓటును రాబట్టాలని కార్యకర్తలకు సూచించారు. మల్కాజ్గిరి పార్లమెంటు పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల అండదండలు సంపూర్ణంగా నాకు ఉండాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని మనం రక్షించుకోవాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. రైతులు నిరుద్యోగులు బడుగు బలహీన వర్గాలు ఆనందంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీని మనం గెలిపించుకోవాలని చెప్పారు. ప్రచారంలో తన దృష్టికి వచ్చిన కొన్ని సమస్యలు ఉన్నాయని మేడ్చల్లో ఒక డిగ్రీ కాలేజ్ అలాగే మల్కాజిగిరిలో బోర్ వెల్స్ పునరుద్ధరణ చేసేందుకు కృషి చేస్తానన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో పరిశ్రమల వలన గాలి, నీరు కలుషితమయ్యాయని, ప్రజల అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ఈ సమస్యలను మన ముఖ్యమంత్రి సహకారంతో పరిష్కరించుకుందామని చెప్పారు. కొంపల్లి ఫ్లైఓవర్ పనులు నత్తనడకన నడుస్తుండడం వల్ల ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఆ పనులు వేగవంతమయ్యేలా చూడాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర నాయకుడు మధుయాష్కి, కూన శ్రీశైలం గౌడ్, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, రాష్ట్ర సిపిఐ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, మున్సిపాలిటీ, శామీర్ పేట, మూడు చింతలపల్లి మండలాల అధ్యక్షులు జయపాల్ రెడ్డి, వైఎస్ గౌడ్, నర్సింలు యాదవ్, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








.
మల్కాజిగిరి పార్లమెంట్లో బీజేపీ తరపున పోటీచేస్తున్న ఈటల రాజేందర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ఈటల సిద్ధమైతే తెలంగాణకు మోదీ ఇచ్చిన నిధులపై కాంగ్రెస్ నేత మైనంపల్లిని పంపిస్తానని, చర్చకు సిద్ధమా అని ఛాలెంజ్ చేశారు. మోదీ, అమిత్ షాలు జేబులోనే ఉంటారంటున్న ఈటల కేసీఆర్ అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకొమ్మని వారికి చెప్పలేదని రేవంత్ రెడ్డి నిలదీశారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి సునీతక్కకు వేసే ప్రతి ఓటు తనకు వేసినట్లేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్లకు ఓటు వేస్తే మూసీలో వేసినట్లేనన్నారు. మల్కాజిగిరిలో అణువణువు తనకు తెలుసని, ఈ ప్రాంత అభివృద్ధికి బాధ్యత తనదేనని చెప్పారు. కోకాపేటలో ఎకరం వంద కోట్లకు చేరినట్లే మల్కాజిగిరిలోనూ వందల కోట్లకు చేరేలా చేస్తానన్నారు. ఇక్కడికి పరిశ్రమలు తీసుకొస్తానని వెల్లడించారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ నేతలే ఎమ్మెల్యేలుగా ఉన్నారని, అందువల్లే ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. మల్కాజిగిరి అభివృద్ధి చెందాలంటే ఎంపీగా సునీతమ్మను గెలిపించండని, సునీతను గెలిపిస్తే మహేందర్రెడ్డి ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్ల మీకు సేవలందిస్తారని తెలిపారు. ముందుగా మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సహనానికి, ధైర్యానికి, పోరాట తత్వానికి, ప్రతీక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అన్నారు. ఎన్ని అవరోధాలు వచ్చినా అక్రమ కేసులు బనాయించిన బెజరకొండ లక్ష్యం కోసం పనిచేసే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేలా కృషి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయంలో

# సైదాబాద్ మహిళా ఎఎస్ఐ సస్పెండ్

హైదరాబాద్ పార్లమెంట్ బిజేపి అభ్యర్థిని హగ్ చేసుకున్న సైదాబాద్ ఎఎస్సై ఉమాదేవిని సస్పెండ్ చేస్తూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. బిజేపి ఎంపి అభ్యర్థి మాధవిలత సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తోంది. ఎన్నికల బందోబస్తులో ఉన్న ఎఎస్సై ఉమాదేవి బిజేపి ఎంపి అభ్యర్థి మాధవిలత ప్రచారం నిర్వహిస్తుండగా హగ్ చేసుకుంది. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన ఎఎస్సైని సస్పెండ్ చేస్తూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.



Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com